నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 29, ఆగస్టు, 2025






## కాంగ్రెస్ పాలన అంటే..
# సెటిల్ మెంట్లు..

**కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** ఎన్నికల్లో అలవీ కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను, కార్మికులను, ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూధన రావు విమర్శించారు.

2లో

- రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిది
- బీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్న గులాబీ జెండా వదలట్లేదు.
- నాయకులే పోయారు... కార్యకర్తలతో పార్టీ బలంగా ఉంది.
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.... అందరి లెక్కలు తెలుస్తాం
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం
- బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు, తాతా మధు, రేగా పిలుపు





# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రత తో లక్ష్య సాధనకు కృషి చేయాలి
- సోషల్ మీడియాకు పరిమితంగా చూడాలి
- మిషన్ వాత్సల్య పీఎం కేర్స్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాలు అందించిన జిల్లా కలెక్టర్



2లో

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు మార్గదర్శనం చేశారు.

2వ పేజీలో...



- ఫస్ట్ ప్రైజ్ కోసం పోటీలో వడ్డీ వ్యాపార దిగ్గజాలు..
- అధికారుల నిఘా కరువు
- బాహ్య ప్రపంచానికి వ్యాపారి..
- తెరచాటు వడ్డీ వ్యాపారం
- కళ్లుమూసి తెరిచేలోపు కుబేరులు



# పోటాపోటీగా వడ్డీ వ్యాపారం..?

2వ పేజీలో...

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** ఏదైనా బండి మీద ఇద్దరు వస్తుంటే సాధారణ ప్రజానీకానికి చలిజ్వరం వచ్చేసే పరిస్థితి అశ్వారావుపేట ప్రజల్లో ఉంది.వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో వ్యవసాయ కూలీలే కాక, చిన్నకారు రైతులు,చిన్నతరహా వ్యాపారులు,మధ్యతరగతి ప్రజలు అనునిత్యం భయంతోనే బతికే పరిస్థితి అని ప్రజలు వాపోయే పరిస్థితి ఉందంటే వడ్డీ వ్యాపారులు ఏ విధంగా పంజా విసురుతున్నారో చెప్పనవసరం లేదు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి లోని వేంసూర్ రోడ్డు,కాకర్లపల్లి రోడ్డు,సిద్ధారం రోడ్డు నందు భారీ వర్షాల కారణంగా ఎగువ నుంచి భారీగా వరద నీరు రోడ్లపై వస్తుండటంతో ఆఆ ప్రాంతాలను, తామర చెరువును సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు పరిశీలించినారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు .ఇళ్లల్లో చిన్నపిల్లలు ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

2వ పేజీలో...



2లో

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

# పోటాపోటీగా వడ్డీ వ్యాపారం...?

మొదటి పేజీ తరువాయి

బయట ఏదైనా వ్యాపారానికి దుకాణం లోపలంతా ఫుల్ వడ్డీ వ్యాపారం, కొందరైతే లక్షలు దాటి కోటి పరిధిలో వడ్డీ వ్యాపారం, వ్యాపారం ముసుగులో చేస్తూనే ఉన్నారు. అరికట్టే నాధుడు లేడు వడ్డీ భారం నుంచి బయటపడని బాధితుడు లేడు.

### బహిరంగంగానే అక్రమ వడ్డీ వ్యాపారం

చట్టబద్ధ రుణ ప్రొవైడర్లు, ప్రభుత్వ సహాయ పథకాలు నిజంగా అవసరమైన వారికి చేరడానికి ప్రయత్నాలు జరుగుతున్నా, అసంఖ్యాకంగా పెరిగిన వడ్డీ వ్యాపారుల వల్ల పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.అశ్వరావుపేటలో వడ్డీ వ్యాపారం (రుణ మాఫియా) దాదాపు విచ్చలవిడిగా కొనసాగుతుంది. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పలువురు వ్యక్తులు సాధారణ ప్రజలకు అత్యవసర సందర్భాల్లో అప్పులు ఇస్తూ, నెలకు రూ 10 నుండి రూ 20 ల వరకు అధిక వడ్డీ వసూలు చేస్తున్నట్లు సమాచారం.చట్టపరంగా అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం చేసే వారు కుప్పలుదప్పలుగా బహిరంగంగానే కనిపిస్తున్నారు. అప్పుచేసుకున్న డబ్బును తిరిగి చెల్లించలేకపోయిన వారి ఇళ్లు, భూములు కోల్పోతున్నారని బాధితులు చెబుతున్నారు. కొందరు అయితే అప్పుల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యల దిశగా వెళ్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుని వడ్డీ వ్యాపారులు ప్రజలను మరింతగా ఆర్థికంగా నలుగుతున్నారని స్థానిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం, పోలీస్ శాఖలు ఈ అనధికార రుణ వ్యాపారాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

మొదటి పేజీ తరువాయి

జలమయమైన రోడ్లు, వంతెనలు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు.. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077.. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని

# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి..





మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13 మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర 10 లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఇట్టి మొత్తం వారికి 23 సంవత్సరాల వయస్సు నిండగానే డ్రా చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇట్టి డబ్బును వృధా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధి కి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. కష్టం ఎప్పుడు వృధా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదని అన్నారు. కాలం ఎంతో విలువైనదని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదని అన్నారు. జీవితంలో ఇది సాధించాలన్న కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. జీవితంలో అప్ అండ్ డౌన్స్ సహజమని, ఒకే రోజు అన్ని మన దగ్గరకు రావని అన్నారు. తాను 3 సార్లు సివిల్స్ పరీక్షలు రాసిన ఫలితం రాలేదని, నిరుత్సాహం చెందక, ఎక్కడ పొరపాట్లు చేసాను అని దీక్షతో పొరపాట్లు సరిదిద్దుకొని ఐఏఎస్ అయ్యానని కలెక్టర్ అన్నారు. అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించానని అన్నారు. పరాజయం నుండి, నిరంతర ప్రయత్నం తో విజయం వైపు సాగాలన్నారు. సోషల్ మీడియా నియంత్రణ తో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాడాలన్నారు. చదువును మించింది లేదని, కష్టపడి చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాలం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని, ఇప్పుడు కాలాన్ని వృధా చేసి, తర్వాత బాధపడితే ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాలం రీత్యా పిల్లలు ఎంతో ధనవంతులని, సోమరితనం వీడి, క్రమశిక్షణ తో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కల్గివుండాలని, డబ్బు ను పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. మంచిగా స్థిరపడి, ఉన్నత స్థానానికి చేరుకోవడమే, తల్లిదండ్రులకు మనం ఇచ్చే బహుమతి అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకం లు పిల్లలకు, కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణు వందన, సంక్షేమ శాఖ అధికారులు, పిల్లలు, పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన అంటే.. సెటిల్మెంట్లు, రియల్ ఎస్టేట్, కమీషన్లు





సూచించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదేళ్ళ కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు. కానీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపు హామీలతో మార్పు కావాలి అంటూ అబద్దపు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ఒకరెమో సెటిల్మెంట్లు, ఇంకొకరు రియల్ ఎస్టేట్, మరొకరు కమీషన్లతో దండుకుంటూ పాలనను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. పదేళ్ళ కాలంలో ఎన్నడూ యూరియా సమస్య రానీయకుండా పాలన చేస్తే సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని, బీజేపీ, కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు. ఏ ఒక్క ఎంపీ కూడా తెలంగాణ ప్రజల కష్టాల గురించి ఒక్కనాడు కూడా నోరు మెదపలేదని, వారి ధ్యాసంతా మాజీ సీఎం కేసీఆర్ పేరును తుడిచివేయాలనే కుట్రలు, కుతంత్రాలు, ప్రయత్నాలు చేస్తున్నారని కానీ కేసీఆర్ పేరును తుడిచివేయడం వారి జేజేమ్మల తరం కూడా కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఛీ... కొడుతున్న ఇంకా ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని, ఇంకా వారు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ఇబ్బందులు పెట్టాలని, జైలులో వేయాలని జపం చేస్తున్నారే తప్ప పాలనపై పట్టు సాధించలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులే పాలనపై పెదవి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు కష్టాలు పడుతుంటూ ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే కూడా పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి రైతుల కష్టాలు వినలేని దౌర్భాగ్యస్థితిలో పాలకులు ఉన్నారని మండిపడ్డారు.

### స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు మనవే.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, కోర్టు మొట్టికాయలు వేయడంతో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారని వారు తెలిపారు.భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఈ నెల 10, 11న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గం వారీగా సమావేశాలు ఉంటాయని ప్రతీ ఒక్కరూ తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా చెప్పవచ్చన్నారు. రాష్ట్రమంతటా మెజారిటీ స్థానాలను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మెజారిటీ జెడ్పీటీసీలను గెలిచి జిల్లా పరిషత్ లను గెలవబోతున్నామని వారి సర్వేలో వెల్లడైందని వారు చెప్పారు. ఇటీవల కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన కానీ గ్రామస్థాయిలో ఒక్క కార్యకర్త కూడా వారి వెంట వెళ్ళకపోవడం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ పైన ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. పార్టీ మారిన వారు ఏ పార్టీలో ఉన్నారో వారికే తెలియదని, కొంతమంది బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారని వారందరూ మరీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశాలకు ఎందుకు రావడం లేదని, ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నామని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీ మారని మన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురిచేసి, అరెస్టులు చేస్తున్నారని, రౌడీ షీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని అయినా కూడా ఏ ఒక్కరూ బెదరకుండా గులాబీ జెండాను వీడకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని వారందరినీ కండ్లలో పెట్టి కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ నాయకులే వీధి రౌడీల్లాగా ప్రవర్తిస్తున్నారని, గత పదేళ్ళలో ఏనాడు కూడా బీఆర్ఎస్ నాయకులు అలా ప్రవర్తించలేదని, వచ్చేది. బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారందరినీ గుర్తు పెట్టుకుంటామని, వారికి తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి వారి రిజర్వేషన్ ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తామని ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదని, కార్యకర్తలను కాదని తాము ఏమి చేయమని అంతిమ నిర్ణయం అధిష్టానందేనని ఎటువంటి పైరవీలకు చోటు లేకుండా తామంతా అభ్యర్థుల కోసం శ్రమిస్తామని భరోసానిచ్చారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహులంతా తమ బయోడేటాను పార్టీ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, బానోతు హరిప్రియానాయక్, మెచ్చా వెంకటేశ్వరరావు, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### మరణించిన నాయకులకు సంతాపం.

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటకు చెందిన తూతా నాగమణి, వైరా నియోజకవర్గంకు చెందిన జడల వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి వారు చేసిన కార్యక్రమాలు, ఎదురైన ఇబ్బందులను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.

# ఇల్లందులో ఘనంగా వినాయక చవితి వేడుకలు










**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** వినాయక చవితి వేడుకలను బుధవారం ఇల్లందు పట్టణ ప్రజలు అత్యంత వైభవపేతంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో సుమారు వందకు పైగా వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. పండుగ రోజు వర్షం బారున కురుస్తున్నప్పటికీ భక్తులు ఏ మాత్రం వెనక్కు తగ్గకుండా గణనాధునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అంబజార్ లో రాజస్థాన్ సేవ మండలి, మార్వాడి సమాజ్ ల ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. జగదాంబ సెంటర్, కరెంట్ ఆఫీస్, ధో నంబర్ బస్తి, 14 నెంబర్ బస్తి, జెకె కాలనీ, ఆర్ అండ్ ఆర్ కాలనీ,స్టేషన్ బస్తి, 24 ఇంక్లైన్, ఇందిరానగర్, కాకతీయ నగర్, పాత ఇల్లందులపాడు,గోవింద సెంటర్ కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో నిర్వాహకులు పెద్ద ఎత్తున మండపాలను ఏర్పాటు చేశారు. ఆయా మండపాల కమిటీ సభ్యులు అత్యంత ఉత్సాహంతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. భక్తుల హృదయాలను ఆకట్టుకునే విధంగా రాత్రి వేళల్లో గణనాథుని ఎదుట వివిధ కళా రూపాల ప్రదర్శనలు, బుర్రకథలు, ఏర్పాటు చేయడానికి సన్నహాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి చంద్ర భాను, సీఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఎప్పటికప్పుడు మండపాల ప్రతినిధులతో మాట్లాడుతూ వారికి ప్రభుత్వ పరంగా తగిన సూచనలు చేస్తున్నారు. అయితే నిమజ్జనం రోజు గణనాథులను ఎక్కడకు తీసుకొనివెళ్ళాలో ఇంకా పూర్తి నిర్ణయం జరగలేదు.

# ఖమ్మం జిల్లాలో వరద స్థితిగతులపై కలెక్టర్‌తో ఎంపీ రవిచంద్ర సమీక్ష



**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్) -** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఖమ్మం జిల్లాలో సంభవించే వరద స్థితిగతుల పై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమీక్షించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ తో ఫోన్లో మాట్లాడి భారీ వర్షాలు, వరదల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి జిల్లాలో ఇబ్బంది లేదని, గురువారం కూడా భారీ వర్షం కురిస్తే వరదపోటు ఉండే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు. ఒక వేళ అలాంటి పరిస్థితే వస్తే ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు కు కలెక్టర్ అనుదీప్ నివేదించారు. ఒకవేళ వరద తలెత్తె పరిస్థితి వస్తే ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ నుంచి కూడా అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేశారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలని మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు ఇంటిపట్టునే ఉండాలని వాగులు వంకలు, పొంగిపొర్లుతున్న దృష్ట్యా జరగనున్న వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని కోరారు. వాగులు ప్రవహించే సమయంలో దాటే ప్రయత్నం మానుకోవాలని వర్షాలకు పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షాలు పడే అప్పుడు ఇంటి వద్దనే ఉండాలని కోరారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..

### నీట మునిగిన గ్రామాలను పరిశీలన..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలు కారణంగా నీటిమయమైన పలు గ్రామాలను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అంకంపాలెం, ఆసన్నగూడెం, నెమలి పేట, పట్వారి గూడెం, దమ్మపేట, గ్రామాలలో ఆయన పర్యటించారు ఈ క్రమంలోనే తుఫాను కారణంగా భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులను వంకలను ఆయన పరిశీలించి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ దిశలోనే ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల ప్రాణాలు ఆస్తులు కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అవసరమైతే సహాయక చర్యలు చేపట్టాలని గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. మంచినీరు, విద్యుత్ సరఫరాలలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, యువజన నాయకుడు కాక రమేష్, పట్టణ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు, ఆర్ఐ బిక్షం, దమ్మపేట పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి,తదితరులు ఉన్నారు.

# అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** జిల్లాలో ప్రజలకు అదనపు ఆదాయం,ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపా రుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు,వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్,సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బి ఎన్ ప్రసా ద్, ఆర్ ఐ నరసింహారావు, ఏఈ సందీప్, ఎంపీ ఓ బాలయ్య, ఏపీఓ విజయ లక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్, వివిధ శాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధా కానివ్వం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 'బషీర్ బాగ్ డే'



**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)-** బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధాకానివ్వబోమని, వారి పోరాట స్పూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. పేద, మధ్యతరగని వర్గాలు, రైతులకు భారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపును ఉపసంవరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు చేపట్టిన చేలో అసెంబ్లీ కార్యక్రమం సందర్బంగా 'బషీర్ బాగ్'లో అప్పటి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలను స్మరిస్తూ వారి చిత్రపటం వద్ద గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో నివాళు లర్పించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ పాతికేళ్ల క్రితం జరిగిన విద్యుత్ పోరాటం చరిత్రాత్మకమని, కమ్యూనిస్టు కార్యకర్తవు పోరాట స్పూర్తిని మరింత పెంచిందన్నారు. పేదల కోసం ప్రాణాలనుసైతం ఫణంగా పెట్టేది కమ్యూనిస్టులేనని బషీర్ బాగ్ పోరాటం చాటిచెప్పిందన్నారు. విద్యుత్ అమరవీరుల త్యాగం, నాటి పోరాటంతోనే ఉచిత విద్యుత్ పథకానికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. విద్యుత్ పోరాట అమరవీరుల స్పూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై తిరగబడాలని, ప్రజలను చైన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మహిళాసమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్ కె షాహీన్, పట్టణ నాయకులు గుత్తుల శ్రీనివాస్, ప్రజానాట్య మండలి నాయకులూ జోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ గ్రామాల వారిగా డ్రాఫ్ట్ పబ్లికేషన్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని 36 గ్రామపంచాయతీలలో స్థానిక ఎన్నికలకు సంబందించిన గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ వార్డుల వారీగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అధికారి. బి .మల్లేశ్వరి, ఎంపీఓ గాంధీలు గురువారం తెలిపారు. పోలింగ్ స్టేషన్ లిస్ట్ కూడా పబ్లిష్ టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం కార్యాలయంలో చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీల ఓటర్ లిస్ట్ వార్డ్ (312) వారీగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ పోలింగ్ స్టేషన్ (312) లిస్ట్ కూడా పబ్లిష్ చేశామన్నారు. మండల ప్రజలు గమనించాలని కోరారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 29, ఆగస్టు, 2025

## నవరాత్రి ఉత్సవాలతో సామాజిక సమానత్వం వెల్లివిరియాలి

**ప్రపంచానికి భారతీయ సంస్కృతులు ఆదర్శం**

**ఎమ్మెల్యే కూనంనేని**

**చవితి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణేష్ టెంపుల్, శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను తిలకించారు. అనంతరం పట్టణ, పరిసర ప్రాంతాలు, గ్రామాల్లో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# దళిత ఉద్యోగిపై దాడి

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**దుండగులను కఠినంగా శిక్షించాలి**

**మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి ఫాల్ రాజు**



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాద్ లో అడిషనల్ ఇండస్ట్రియల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న రాజ్ కుమార్ పై దాడికి పాల్పడిన దుండగులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాల మ హానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజు డిమాండ్ చేశారు.అగ్ర కులాలకు చెందిన కొందరు వ్యక్తులు రాజకుమార్ పై చేసిన దాడిని ఆయన ఖండించారు.గురువారం భద్రాచలం పట్టణంలో ఉన్న ఎంసీ కాలనీలో గురువారం జరిగిన మాల మహానాడు కార్యకర్తల అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉస్మానియా యూనివర్సిటీ కూత వేటు దూరంలో నివాసముంటున్న రాజకుమార్ అడిషనల్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ను కుల దుర హంకారి అయిన హౌస్ ఓనర్ కౌసల్య రెడ్డి అతని అనుచరులు ముగ్గురు శ్రీధర్ రెడ్డి పథకం ప్రకారం కాపు కాసి డ్యూటీ నిమిత్తం ఆఫీస్ కి వెళుతున్న దళిత ఉద్యోగి రాజ్ కుమార్ పై విచక్షణారహితంగా దాడి చేసి మొహంపై పిడుగులు గుద్ది 9 కుట్లు పడే విధంగా మృగాళ్ల ప్రవర్తించిన ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేశారు.ఇటువంటి దాడులు దళిత ఉద్యోగులపైన జరగటం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. దళిత ఉద్యోగి పైనే కక్షపూరితంగా వ్యవహరించి వివక్షత చూపించి అతి దారుణంగా గాయపరిచి న దుండగు లను వెంటనే పోలీసులు అరెస్టు చేసి శిక్షపడేలాగా చూడాలని కోరారు.ఒక దళిత ఉద్యోగికే రక్షణ లేకపోతే సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరిగిన సంఘటన పరిగణలోకి తీసుకొని, మరొకసారి దళితులపై అగ్రవర్ణాలు ఇటువంటి దాడులకు పాల్పడకుండా కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వాలు దళితులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని దళితులకు సరైనటువంటి రాజకీయ స్థానం కల్పించలేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే జరిగిన సంఘటన పై విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేణు బలరాం జంగం కరుణాకర్ కట్ట సైదులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఘనంగా లంబోదరునికి పూజలు



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక 13 వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ లో మాజీ కౌన్సిలర్ కడకంచి పద్మ ఆమె కుమారుడు కడకంచి వీరస్వామి, సిద్ధి వినాయక యూత్ కమిటీ ఆ ధ్వ ర్య ం లో లంబోదరుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని భక్తులందరూ తమ తమ ఇళ్ళలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం వార్డులో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్దకు వచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వీరస్వామి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామని, చివరి రోజున పెద్ద ఎత్తున స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా**

**మధురబస్తిలో గణేష్ మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నేత**





**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతకు, సోదరబాబాన్ని పెంపొందించేందుకు వేదిక కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.కె. సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోనిల 30వ వార్డు, మధురబస్తిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ గురువారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి నిర్వహించుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ భారతదేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడమేకాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరిని ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమని, ఈ ఆనవాయితీను భవిష్యత్తులోనూ కొనసాగించి ప్రజల్లో ఐక్యతను పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, 30వ వార్డు మాజీ కౌన్సిలర్ నేరెళ్ళ సమైఖ్య, నాయకులు పిడుగు శ్రీనివాస్, పీక కృష్ణ, మంచినీళ్లు విజయ్, సుధాకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ని సందర్శించిన చీఫ్ కన్జర్వేటర్ భీమ్లా నాయక్





**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు రేంజ్ పరిధిలో ప్లాంటేషన్ ని అటవీశాఖ అధికారి వరంగల్ జోన్ చీఫ్ కన్సర్వేటర్ బిమ్లా నాయక్ సందర్శించారు. రేంజ్ పరిధిలో మనుబోతులగూడెం సెక్షన్ లో రేగుల గండి, వేములూరు బిట్ల పరిధిలో అన్యక్రాంతమైన అటవీ భూమిని సెక్షన్ ఆఫీసర్ నాగరాజు సుమారు 225 హెక్టర్ల రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని. 2024-2025 సంవత్సరంలో 120 హెక్టార్ల ప్లాంటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ కన్జర్వేటర్ మాట్లాడుతూ అడవులను అక్రమంగా నరకటం చట్టరీత్యా నేరమని, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అడవిని కోల్పోవడంతో పర్యావరణంలో భాగంగా మానవ మనుగడకు పెను ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు.అడవులను నాశనం చేయడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి నష్టం ఏర్పడుతుందని, విద్యావంతులు అడవుల పెంపకం పై సమీపంలో ఉన్నటువంటి వారికి అవగాహన కల్పించాలని, అటవీ ప్రాంతం మైదాన ప్రాంతంగా మారడంతో అడవిలో ఉన్నటువంటి వన్యప్రాణులు రక్షణ లేక సమీప గ్రామాల్లోకి సంచరిస్తున్నాయని అన్నారు. అనంతరం ఎఫ్ ఆర్ ఓ,సెక్షన్ ఆఫీసర్ పూనెం నాగరాజు, సిబ్బందిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి కిష్ట గౌడ్, ఎఫ్డిఓ మహమ్మద్ సయ్యద్ ముక్సుద్ , రేంజ్ ఆఫీసర్ ఉపేంద్ర, బీట్ ఆఫీసర్లు తదితరు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరం విజయవంతం

**పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కొరకు 600 మంది తరలింపు**



**భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్ )–** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ అధ్వర్యంలో 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ బృందం భద్రాచలంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమైనవి. ఇందులో భాగంగా గురువారం మూడవ బ్యాక్లో 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమంను భద్రాచలం రామాలయం ఈవో ఎల్.రమాదేవి, జెండా ఊపి ప్రారంభించినారు. నేపథ్యంలో ఆమె మాట్లాడారు.భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థల అందించే సేవలను అభినందించినారు. ఈ శిబిరములో మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థుల పాత్రను అభినందిస్తూ, నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నర్సింగ్ విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మారుతి నర్సింగ్ కళాశాలల అధినేత డా.ఎస్.ఎల్. కాంతారావు, డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ మాట్లాడారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సహాయ సహకారాలతోఈ శిబిరములు నిర్వహించగలు గుతున్నామని, వారికి అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 600 మంది కంటి ఆపరేషన్కు ఎంపిక జరిగిందని, ఈ శాస్త్ర చికిత్స నిమిత్తము బ్యాచిల వారిగా ఒక్కొక్క బ్యాచి కి 41 మంది చొప్పున15 బ్యాచ్లుగా హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా?ఎస్.ఎల్.కాంతారావు, ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, లయన్, వై. సూర్యనారాయణ, కమలా రాజశేఖర్, లయన్ పల్లంటి దేశప్ప, డా? భాను ప్రసాద్, జి. రాజారెడ్డి, జి. సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండపాలలో కొలువైదీరిన గణేశుడు

**ఘనంగా వినాయక చవితి వేడుకలు**





**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలో వినాయక చవితి సందర్భంగా ప్రతి వాడవాడలా వినాయక ప్రతిమాలను దాతలు, కమిటీ సభ్యులు బుధవారం మండపాల్లో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, స్వప్న, శ్రీ రామాలయం వద్ద గౌరిశెట్టి చంద్రశేఖర్, శ్రీదేవి, భగత్ సింగ్ సెంటర్లో రమేష్ వారి సతీ మణి, కొమ్ముగూడెంలో న ం వ ్ర ్వ ల నరసింహారావు, అనిత దంపతులు, మర్కోడు శ్రీ రామాలయం వద్ద గుండు నరేందర్, ఉపేంద్ర, బొడ్రాయి సెంటర్ వద్ద తాళ్లపల్లి రామ్మూర్తి, ఇందిరా అంబేద్కర్ కాలనీలో దొడ్డి రాము–మమత జిన్నెలగూడెం ఎస్సీ కాలనీలో వేమూరి రవి, మమత దంపతులు విగ్రహాలను కమిటీ వారికి అందించి శ్రీ వరసిద్ధి వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వినాయక మండపాలకు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయా మండపాల్లో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**-వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



సత్తుపల్లి లోని వేంసూర్ రోడ్డు, కాకర్లపల్లి రోడ్డు, సిద్ధారం రోడ్డు నందు భారీ వర్షాల కారణంగా ఎగువ నుంచి భారీగా వరద నీరు రోడ్లపై వస్తుండటంతో ఆఆ ప్రాంతాలను, తామర చెరువును సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు పరిశీలించినారు.లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు .ఇళ్లల్లో చిన్నపిల్లలు ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై పి రామారావు

వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-



కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైరా ఎస్సై పి రామారావు అన్నారు .గురువారం వైరాలోని లోతట్టు ప్రాంతాలు అయినా రాజీవ్ నగర్ కాలనీ , ఇందిరమ్మ కాలనీ ప్రాంతాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి ఎస్సై రామారావు పర్యటించారు . లోతట్టు వరద ప్రవాహం పక్కన ఉన్న కుటుంబాలను అక్కడ నుంచి తరలించారు .వరద ప్రవాహం పెరిగితే పునరావస కేంద్రానికి తరలించే విధంగా ఏర్పాట్లు కూడా చేశారు. వైరా మండలం స్నానాల లక్ష్మీ పురం ,ముసలమడుగు గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని , వర్షాలు ఇదేవిధంగా కురిస్తే వరద ప్రభావం పెరిగి రిజర్వాయర్ అలుగుల ద్వారా వైరా నది ఉధృతంగా ప్రహరించే ప్రమాదం ఉందని, ఎప్పటికప్పుడు ప్రజలు వరద ప్రవాహాన్ని గమనిస్తూ ఉండాలని ఆయన తెలిపారు , నీటి ప్రవాహం వద్దకు వెళ్లినవారు నీటిలో దిగి ప్రమాదాలకు గురి ఆవద్దని ఆయన సూచించారు.

## ఘనంగా రాయల రాము జన్మదిన వేడుకలు

వైరా సూర్య ఆర్సీ:-



తల్లాడ కి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాయల రాము పుట్టినరోజు సందర్భంగా వైరా రిజర్వాయర్ గుట్టమీద ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వైరా లో ఆయన మిత్రులు,
మరియు తల్లాడ మిత్రులు బుధవారం రిజర్వాయర్ గుట్ట వద్ద జరిగిన జన్మదిన వేడుకలు కార్యక్రమం పాల్గొని రామారావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు, ఈ కార్యక్రమంలో పలువురు రాయల రాము మిత్రులు పాల్గొన్నారు.

## ఆక్రమణల నుండి సత్తుపల్లి ని కాపాడండి

**- అక్రమ కట్టడాలతో సత్తుపల్లి ని ముంచెత్తుతున్న వరద.**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ .**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



సత్తుపల్లి నలువైపులా చెరువులో కుంటలో కాలువలతో పాటు అక్రమ నిర్మాణాల కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సత్తుపల్లిలో ఎటు చూసినా వరదమయం అయిందని అందుకు కారణమైన అక్రమ నిర్మాణాల నుంచి సత్తుపల్లి ని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లి ప్రాంతంలో వివిధ ఏరియాల్లో తుఫాన్ కారణంగా ఎక్కడ చూసిన వరద మీరే కనపడుతుంది. పంట కాలవలను వాగులను డ్రైనేజీలను ఇతర ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల సత్తుపల్లి మొత్తం వరద మయం అయిందని దండు ఆదినారాయణ అన్నారు . గత ప్రభుత్వంలో పర్మిషన్ల నిర్మాణాలు ప్రభుత్వ భూముల ఆక్రమణ కుంటలో చెరువులు ఎక్కడికక్కడ ఆక్రమించి రియల్ ఎస్టేట్ పేరుతో వాగులను వంకలను ఆక్రమణ చేసి దొంగ పాసుబుక్కులు, దొంగలు రిజిస్ట్రేషన్లు చేయడం ద్వారా సత్తుపల్లిని వరద ముంచేత్తుతుందని అట్టి నిర్మాణాలపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టి సత్తుపల్లి ని కాపాడాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు .



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ ముత్తిలింగం - ఎస్ ఐ కే. వెంకటేష్**

**-భారీ వర్షాలతో స్తంభించిన జనజీవనం**

**- అలుగు పారుతున్న లంకాసాగర్, రాతోని చెరువులు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా పెనుబల్లి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి భారీ వర్షం కురవడంతో మండలంలోని వాగులు పొంగి పొర్లుతున్నాయి. డ్రైనేజీలు నిండి రోడ్లపై వరద నీరు ప్రవహిస్తున్నాయి. చెరువులు నిండి జల కళను సంతరించుకున్నాయి. పెనుబల్లి రాథోని చెరువు, లంకసాగర్ చెరువు నిండు కుండని తలపిస్తున్నాయి. లంకసాగర్ ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం 16 అడుగులు కాగా బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు 16 అడుగులు మించి వరద నీరు చేరుకోవడంతో అలుగు ప్రవహిస్తుంది. రాథోని చెరువు నీటి సామర్థ్యం దాటి నీరు చేరింది. అలుగుపడి భారీగా వరద దిగువ ప్రాంతాలకు ప్రవహిస్తుంది. సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం, వీఎం బంజర్ ఎస్ఐ ఐబి సిబ్బందితో కలిసి లంక సాగర్ ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహ పరిస్థితులను పరిశీలించారు. మండలంలోనిభారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి వరద నిరుచేరడంతో ఇబ్బందులకు గురైయ్యారు. పలు కాలనీలలో నీరు ప్రవహిస్తుంది. వియం బంజర్ గ్రామంలోని పాత లోతట్టు కాలనీ భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. కాలనీ వాసులు బయటకు వచ్చేందుకు నానా యాతనలు పడుతున్నారు. వియం బంజర్ ఎస్సీ కాలనీలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఇళ్లలోకి వరద నీరు చేరడంతో అవస్థలకు గురైయ్యారు. భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలలో వరి పంట నీట మునిగింది. వి ఎం బంజర్, పెనుబల్లి గ్రామంలోని అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ ముత్తిలింగం మండల ప్రజలకు సూచించారు. చెరువులు, వాగులు, వంకల వద్దకు పర్యాటకులు ఎవరు వెళ్లవద్దని వీఎం బంజర్ పోలీసులు హెచ్చరించారు. భారీ వర్షాలతో విద్యుత్ పరికరాలతో జాగ్రత్త వహించాలని కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని సూచించారు. ఇండ్లలో విద్యుత్ పరికరాల పట్ల తగు జాగ్రత్తలతో మెలగాలని వినాయక మండపాల వద్ద కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీసు శాఖ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అభ్యంతరాలకు ఈనెల 30వ తేదీ వరకు గడువు

**- నోటీసు బోర్డుపై ముసాయిదా ఓటర్ల జాబితాలు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



వార్డుల వారీగా పెనుబల్లి మండలంలోని గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితాను అభివృద్ధి కార్యాలయ అధికారులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఆదేశాలతో పల్లి మండలం 33 గ్రామ పంచాయతీలు ముసాయిదా ఓటర్ల జాబితాను ఎంపీడీవో అన్నపూర్ణ మండల అభివృద్ధి కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను పంచాయతీ కార్యాలయంలో లేదా ప్రజా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 30 వ తేదీ వరకు ఫిర్యాదులు స్వీకరించ బడతాయని ఎంపీడీవో అన్నపూర్ణ తెలియజేశారు. ఈ అవకాశాన్ని పెనుబల్లి మండల ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాకలిపాటి సారిక మృతి విచారకరం

**- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పాకలపాటి సారిక ఆకస్మిక మరణంతో సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి, కాంగ్రెస్ రాష్ట్ర నేత దయానంద్ విచారం వ్యక్తం చేశారు. పెనుబల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కందిమళ్ల వారి బంజర్ గ్రామానికి చెందిన పాకలపాటి సతీష్ సతీమణి సారిక మంగళవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఎమ్మెల్యే రాగమయి రాష్ట్ర నేత దయానంద్ లు సారిక పార్థివ దేహాన్ని సందర్శించి విచారం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పాతపాటి సతీష్ ని ఓదార్చి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సారిక మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు.....

చింతకాని సూర్య మేజర్ న్యూస్:

రెండు రోజులుగా మండల వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలో ఎడతెరిపిలేకుండా వర్షంప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్న చెరువు అలుగు వస్తున్నాయి.జలదిగ్బంధంలో ఖమ్మం బోనకల్ రహదారి స్తంభించిన రాకపోకలు.... రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువన కురుస్తున్న వర్షాలతో పందిళ్లపల్లి పెద్దచెరువుకు పెద్ద ఎత్తున వరదనీరు పోటెత్తింది. దీంతో పెద్దచెరువు అలుగు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తుంది. పెద్దచెరువు అలుగునుంచి వచ్చిన వరదనీరు పందిళ్లపల్లి పాఠశాల సమీపంలో అల్లం గార్డెన్ ప్రాంతం జలదిగ్బంధంలో మునిగిపోయింది. ఖమ్మం టూ బోనకల్ రహదారిపైకి పెద్ద ఎత్తున నీరు చేరటంతో రోడ్డుపై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.



రామకృష్ణాపురం ఎస్ఆర్ హోమ్స్ దగ్గర రహదారిపై ఉన్న బ్రిడ్జికి గోతిపడటంతో ఎప్పుడు తెగిపోతుందన్న భయాందోళనతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. లచ్చగూడెం నుండి నేరడ వెళ్లే రహదారిలో వాగు పొంగి పొర్లటంతో రాకపోకలు ఆగిపోయాయి. పాతర్లపాడు టు నాగులవంచ బొప్పారం నుంచి పందిళ్ళపల్లి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ స్థానిక తహసిల్దార్ రమణారెడ్డి చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# మట్టి గణపతే మహా గణపతి భక్తిశ్రద్ధలతో పూజలు

వైరా సూర్యఆర్ సిః–

ఓం గం గణపతయే నమః ఓం మంగళ పతయే నమః అంటూ ఆదిదేవుడు గణేష్ పూజలు అందుకున్నాడు బుధవారం నుండి తొమ్మిది రోజులు పాటు జరిగే ఉత్సవాలకు అన్ని మండపాలు ముస్తాబయ్యాయి ఉండ్రాలయ్య కు దండాలు పెడుతూ నిత్యం పూజ చేసేందుకు భక్తుల సిద్ధమయ్యారు ఊరు వాడ మండపాల్లో ఆ దేవ దేవుడిని ప్రతిష్ఠించారు వైరాలో ప్రతి వార్డులో ఐదు విగ్రహాల వరకు ప్రతిష్టించారు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఇంట్లో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.వైరాలోని వరసిద్ధి వినాయక మందిరంలో వినాయకునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు తొమ్మిది రోజులు పాటు పలువురు భక్తులు గణేష్ మాలలు ధరించారు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను భక్తులకు అందించారు వైరా సాయిబాబా మందిరం ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో విగ్రహాలను భక్తులకు అందించారు పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు గణనాథుడు వినాయకుడు మనందరి ఆశయాలు నెరవేర్చాలని తలపెట్టిన ప్రతి కార్యం విజయవంతంగా పూర్తి అవ్వాలని వినాయక స్వామి ఆశీస్సులతో ఆరోగ్యం కలగాలని కుటుంబంలో సౌఖ్యం నెలకొనాలని లయన్స్ మిత్రులందరికీ మరింత సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజానికి మేలు చేసే అవకాశాలు మరింత లభించాలని మురళీకృష్ణ ఆకాంక్షించారు వినాయకుడు మనకు శక్తి జ్ఞానం ధైర్యం



ప్రసాదించి ఎప్పటికప్పుడు సేవ మార్గంలో నడిపించాలని భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సాయిబాబా మందిరం ఆర్యవైశ్య కళ్యాణ మండపాలలో మట్టి గణపతి మహా గణపతి అని నిర్వాహకులు భక్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్ రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు జిల్లా కమిటీ సభ్యులు మాదినేని సునీత నూకల శ్రీనివాసరావు వనమా విశ్వేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ సభ్యులు వనమా వెంకటేష్, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి శివ వనమా చిన్ని తదితరులు వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రసన్న గణపతి క్షేత్రంలో ఘనంగా గణనాథుని ఉత్సవాలు

## – నిత్య అన్న ప్రసాదం ప్రారంభం.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సత్తుపల్లి శివారులో గల ప్రసన్న గణపతి క్షేత్రంలో 23వ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఆశా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్అక్కడ జరిగే నిత్య అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.సత్తుపల్లి ఏసిపి రఘు సాంస్కృతిక కళావేదికను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, నా ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, కమల్ పాష తదితరులు పాల్గొన్నారు. గణపతి విగ్రహ దాత నరుకుళ్ళ కృష్ణారావు దంపతులను సత్కరించారు.కార్యక్రమంలో ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారిలో ట్రస్ట్ కమిటీ సభ్యులు, గణపతి ఉత్సవ



నిర్వాహకులు చలసాని సాంబశివరావు, కూసంపుడి శ్రీనివాసరావు , కొత్తూరు ప్రభాకర్ రావు, గాది రెడ్డి రాంబాబు రెడ్డి , మందపాటి కేశవరెడ్డి, సరస్వతి, క్రాంతి కుమార్, రవి రాజు ,రత్నాచారి తదితరులు , గణపతి మాలధారణ చేసిన భక్తులు ఉన్నారు.

# ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించిన బాణాల రామయ్య - పార్వతమ్మ

## –తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

వైరా సూర్య ఆర్సిః



ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించిన బాణాల రామయ్య, పార్వతమ్మ ఆదర్శ దంపతులు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం వైరా మండలం లింగన్నపాలెం లో బాణాల పార్వతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రామయ్య పార్వతమ్మ దంపతులు తమ కుటుంబ సభ్యులు అందరినీ కమ్యూనిస్టు పార్టీ వైపు నిలబెట్టి ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీసభ్యులు తోట నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, బాణాల వెంకట్రావమ్మ, తోటకూర బాబురావు, యనమద్ది రామకృష్ణ, కరీమ్, పార్వతమ్మ కుమారులు సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి మరియు పార్టీ నాయకులు బాణాల లక్ష్మీనారాయణ బాణాల వెంకటేశ్వర్లు బాణాల నాగ బ్రహ్మచారి మరియు కుమార్తె ఈశ్వరమ్మ మరియు రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, ఎస్ కె జానీమియ్య గరిడేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రదర్శన

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ఓటరు జాబితాకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ను ప్రదర్శించారు.ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం మున్సిపాలిటీ విభజన అనంతరం 21 పంచాయతీలుగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ పంచాయతీల పరిధిలో మొత్తం 35,796 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళా ఓటర్లు 18,640 మంది కాగా, పురుష ఓటర్లు 17,154 మంది ఉన్నారు. మరో ఇద్దరు ఇతర ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెల్పారు.అత్యధికంగా ఎం వెంకటయ్య పాలెం గ్రామ పంచాయతీలో 3,746 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా దారేడు పంచాయతీలో 709 మంది ఓటర్లు ఉన్నారు. శుక్రవారం జిల్లా స్థాయిలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 30న మండలంలో మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం అనంతరం వారి నుంచి అభ్యంతరాల సేకరణ తర్వాత ఓటరు తుది జాబితా ఖరారు కానుంది.

# భారీ వర్షాల కారణంగా స్తంభించిన సింగరేణి బొగ్గు ఉత్పత్తి.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



సత్తుపల్లి లో ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా సింగరేణి ఉపరితల బొగ్గు గనుల ఉత్పత్తి ఆగిపోయింది అని సింగరేణి అధికారులు తెలిపారు. స్థానిక జేవీఆర్ ఓసి లో వర్షం కారణంగా 1,60,000 క్యూబిక్ మీటర్ల పరిధిలో 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని, అలాగే కిష్టారం ఓసి నందు కురుస్తున్న వర్షం వల్ల 50 వేల క్యూబిక్ మీటర్ల పరిధిలో పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని సింగరేణి ఉన్నతాధికారులు తెలిపారు.

# నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్..

**-మనోజ్ కుమార్ యుక్త వయసులో చనిపోవడం బాధాకరం ..కూరాకుల, -మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళి అర్పించిన వివిధ పార్టీ నాయకులు**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త పగడాల నాగేశ్వరరావు (నగేష్)కుమారుడు మనోజ్ కుమార్ గత ఏడు రోజుల క్రితం మృతి చెందిన విషయం విధాతమే.మనోజ్ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం చిన్నగోపతి గ్రామానికి చేరుకొని మనోజ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణం ఏమిటనీ అడిగి తెలుసుకున్నారు.మనోజ్ కుమార్ యుక్త వయసు లో చనిపోవడం బాధాకరమని వారు అభిప్రాయ పడుతూ మనోజ్ కుమార్ తల్లిదండ్రులు పగడాల నగేష్ వనజాక్షి లను ఓదార్చి ధైర్యంగా ఉండాలనీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రవతి,మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ సతీమణి మంజుల,డిసిసిబి డైరెక్టర్,గొర్రెల కాపరుల సహకార సంఘం ఉమ్మడి ఖమ్మంజిల్లా మాజీ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, మాజీ ఎంపీపీలు ఎర్ర బాబు గోసు మధు,గూదే భద్రయ్య, చిత్తారి సింహాద్రి యాదవ్,కొనిజర్ల మండలం మాజీ జెడ్పిటిసి పోట్ల కవిత శ్రీనివాసరావు,దొండపాటి రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం,కార్యదర్శి పగడాల మధు,వైరామార్కెట్ కమిటీమాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య,సొసైటీ చైర్మన్ చెరుకుమల్ల రవి, డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు,మాయల గంగయ్య తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్, నర్రి మారయ్య,దొడ్డి సాంబయ్య,అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులుచిలకల వెంకట నరసయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కబిడ మురళి మాజీ అధ్యక్షులు తుప్పత్తి మల్లికార్జున్



రావు,మూడుముంతల గంగరాజు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు, పొట్లపల్లి శేషగిరి,ఎస్కే మస్తాన్, రైతు సంఘం నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచులు పొట్లపల్లి జీడయ, సవల ముత్తయ్య,జిల్లా మహేష్, డాక్టర్ బోయినపల్లి శ్రీనివాసరావు, కోవిన్ని గోపాలరావు, అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ లు బండారు మల్లయ్య, సవల లాలయ్య,డేరంగుల లక్ష్మయ్య,భద్రయ్య,రాయల నాగేశ్వ రావు,మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము జయపాల్,సవల నాగేశ్వరరావు,బ ండారు కృష్ణ, కందిబండ రామారావు,తడికమళ్ళ కాటయ్య,హనమయ్య ఆదినారాయణ,సాంబయ్య జూనియర్ మహేష్,గూదే ఏకేశ్వరరావు, తిరుపతిరావు, అనిల్, ప్రముఖులు హాజరైన వాళ్ళ అర్పించారు.

# మరోసారి కూలిపోయిన ఆధునికీకరణ పనులు

**- గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి మరల నాణ్యత తో నిర్మించాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**సూర్య మేజర్ న్యూస్ వైరా :-**

వైరా రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు గైడ్ వాల్ మరోసారి విప్పలమడక గ్రామం పారుపల్లి అన్నపూర్ణ కళ్యాణమండపం ఎదురుగా ఏబై మీటర్ల కూలిపోయింది అని ఆధునీకరణ పనుల్లో భాగంగా నిర్మాణం చేసిన గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి నాణ్యత తో నిర్మించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రెండవసారి కూలిన గైడ్ వాల్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైరా ఆధునికీకరణ రెండవ దశ పనులు కు 42 కోట్ల రూపాయలు మంజూరు చేసింది అని అన్నారు, పనులు వర్ష కాలంలో చేయుట తోపాటు కనీసం ఐరన్ లేకుండా కేవలం సిమెంట్, కంకర కాంక్రీట్ వేయడం వల్ల గతం లో వంద మీటర్ల,





మరల ఏబై మీటర్ల దూరం కూలిపోయింది అని మరికొన్ని చోట్ల కాంక్రీట్ బీటలు వారిన పరిస్థితి నెలకొంది అని గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి మరల నాణ్యత తో నిర్మించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు యనమద్ది రామకృష్ణ, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, కొల్లికొండ వీరభద్రం,గరిడేపల్లి సుబ్బారావు,రామారావు , బసవయ్య రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సారు మా గూడు గోడు వినండి..





**సూర్య మేజర్ న్యూస్ వైరా :-**

వైరా మున్సిపాలిటీ లో గల ఏడో వార్డు బ్రాహ్మణపల్లి నందు ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న షేక్ సైదాబి బందేల్లి వృద్ధ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని గత కొంతకాలంగా అధికారులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. కానీ ఏ అధికారి కూడా తమను పట్టించుకోవట్లేదని వాపోతున్నారు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మా ఇల్లు మొత్తం నేట మునిగింది అని ఆ వృద్ధ దంపతులు బోరున తమ బాధను చెప్పుకొని కన్నీరు మున్నేరు అవుతున్నారు. ఉండటానికి సరైన నివాసం లేక తినడానికి కూడా ఇబ్బంది పడుతూ. బిక్కు బిక్కున గడుపుతున్నారు ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తూ ఉన్నారు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకతవకలు జరిగాయి అనడానికి ఇది ఒక నిదర్శనంగా పలువురు చెప్పుకుంటున్నారు. చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు అయ్యో పాపం ముసలివారు అని కూడా ఎవరు పట్టించుకోవట్లేదు ఇల్లు ఉన్న వాళ్ళకి ఇందిరమ్మ ఇల్లు వచ్చింది ఇల్లు లేని ఇలాంటి నిరుపేదలకు మాత్రం ఇల్లు రాలేదు అని చెప్తున్నారు.

# రవీందర్ మృతి సిపిఐకి తీరని లోటు

**- జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

కొత్త కొండ రవీందర్ మృతి సిపిఐ కి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం గ్రామంలో ఆయన సంస్మరణ సభను శాఖ సెక్రెటరీ మెట్ల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి జిల్లా, మండల పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి మాట్లాడుతూ... పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో రవీందర్ సైనికుడిలా ముందుండి నడిచే వాడన్నారు. నిక్కర్సైన కమ్యూనిస్టుగా ఈ ప్రాంతంలో పార్టీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. అతని కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య ఉన్నం రంగారావు వెంపటి సురేందర్ పగిళ్ల వీరభద్రం మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ మండల సమితి సభ్యులు లింగా వెంకటనారాయణ , పాసంగుల చందర్రావు , బానోతు రామ్మూర్తి ,అజ్మీర జగన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి అనేది ప్రజలందరినీ ఏకం చేసే ఆధ్యాత్మిక పర్వదినం

**- గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి.**

**-ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్ 2 ఐదవ వార్షికోత్సవ ఉత్సవాలు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్ 2 లో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు కుడుస్తున్నప్పటికీ వినాయక భక్తులు మండపాలను ఏర్పాటు చేసుకొని బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రజల్లో మతసామరస్యం, దైవభక్తి, సమిష్టితత్వం మరింతగా బలోపేతం కావాలన్నారు. దేశ ఐక్యత, శాంతి, పురోగతి, శ్రేయస్సుకోసం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించడానికి గణేశ్ ఉత్సవాలు నిర్వహణ ఎంతో ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. భక్తకోటిపై ఆ గణేష్ ని కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కమిటీ ప్రార్థించారు. మండపాల నిర్వహకులు ఆధ్యాత్మిక క్రమశిక్షణతో,భక్తితో ఆదర్శవంతంగాగణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. విగ్రహ దాత బుగ్గవీటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రభాత్ నగర్ 2 కాలనీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రముఖ నాయకులు మరియు ప్రజలందరూ పాల్గొన్నారు.

# చిన్నారి ప్రాణం బలిగొన్న పాముకాటు.

**- చిన్న పాకాలగూడెం గ్రామంలో విషాద ఘటన.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలో చిన్న పాకాలగూడెం గ్రామానికి చెందిన గౌర గోపి, మౌనిక దంపతుల చిన్న కుమార్తె లోహిత (5) కట్ల పాము కాటు కారణంగా చనిపోయిన దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. గోపి, మౌనిక దంపతులు తమ పిల్లలతో కలిసి ఇంట్లో కింద నిద్రిస్తుండగా ఇంట్లోకి ప్రవేశించిన కట్ల పాము తల్లి మౌనిక, ఆమె పక్కన నిద్రిస్తున్న లోహితను కాటు వేసింది చిన్నారి మృతిచెందింది. తల్లి మౌనిక పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా హరికృష్ణారెడ్డి, అద్దంకి అనిల్, చాంద్ పాషా, దుగ్గిరాల రవి, షేక్ ఖాసీం తదితరులు హాజరై సంతాపం వ్యక్తం చేశారు.

# భారీ వర్షానికి పొంగిన వాగులు,వంతెనలు

-వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్
-కొత్త వంతెనల నిర్మాణం కొరకు కృషి చేస్తానని హామీ
-అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశం
-వర్షాలకు ప్రజలు బయటకు వెళ్ళవద్దని సూచించిన ఎమ్మెల్యే



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –**
మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు,వాగులు పొంగిపొరలు తున్నాయి.మండల పరిధిలోని పడమట నర్సాపురం, బేతాలపాడు గ్రామాల మధ్య తుమ్మల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగు వరద ప్రవాహాన్ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మండల అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా పలు లోతట్టు వంతెనల వద్ద వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తోందని,వరదల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.లో లెవెల్ బ్రిడ్జిల కారణంగా ఈ పరిస్థితి నెలకొందని,లో లెవల్ వంతెనలతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ఈ సమస్యను పరిష్కారించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భవిష్యత్తులో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణాలకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వాగు పరివాహక ప్రాంతాలలో దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.భారీ వర్షాలు కురుస్తాయన్న సమాచారం ఉన్నందున మండల అధికారులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు అందించేందుకు అందుబాటులో ఉండాలని,ఎప్పటికప్పుడు లోతట్టు వంతెనల వద్ద వరద ప్రవాహాన్ని సమీక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వర్షాలకు వరద ఉధృతితో ప్రవహించే వంతెనలను ప్రజలు దాటే ప్రయత్నం చేయవద్దని,వరద ప్రవాహాన్ని అంచనా వేయక కొట్టుకుపోయే ప్రమాదం ఉందని,ప్రజలు ఇళ్ల వద్దనే ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో సహాయం కొరకు 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తాళ్లూరి రవి,తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్, సీఐ దొబ్బల శ్రీలక్ష్మి, ఎస్ఐ బాదావత్ రవి, ఆర్ఐ చీమల ఆదినారాయణ,ఎంపీఓ తులసిరామ్ ,పంచాయతీ సెక్రటరీ హారిక,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,మండల నాయకులు లేళ్ల గోపాలరెడ్డి, లచ్చు నాయక్, ఆర్కె నాయుడు, మెంతుల కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రదర్శన

-అభ్యంతరాలు ఉంటే లిఖితపూరకంగా ఫిర్యాదు చేయాలి.
- ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సమక్షంలో మండల వ్యాప్తంగా 10 పంచాయితీల ఓటర్ల జాబితాను ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ రెండో ఆర్డినరీ ఎన్నికలకు సంబంధించిన ఫోటో తో కూడిన ఓటర్ జాబిత, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను పంచాయతీ కార్యాలయాలతో పాటు ఎంపీడీవో కార్యాలయంలో ప్రదర్శన చేశామని, మండలంలో 16,932 ఓటర్లు, ఉండగా అందులో పురుషులు 8363, మహిళలు 8569 మంది ఉన్నారని తెలిపారు . మండల వ్యాప్తంగా 98 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఓటర్ల జాబిత, పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 తేదీ లోపు లిఖితపూర్వకంగా పంచాయతీ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయ తీరాజ్ అధికారి షేక్ షాబ్నా, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్ రావు, వెంకటేశ్వరావు, సావిత్రి తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి...

- రాయగూడెనికి చెందిన 60 కుటుంబాలు చేరిక
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి గురువారం చేరాయి. ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ,రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 500కే వంట గ్యాస్, ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి సత్యనారాయణ, నాగరాజు, మధు, బోలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**
ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం ,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహన దారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి లాప్‌టాప్ పంపిణీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సామాజిక సేవలో భాగ ంగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినికి గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్న కుమారి ఉప్పు వాసంతి కి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేసి, వారి చదువును ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. చేతన ఫౌండేషన్ ఈ దిశలో చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పడకేసిన పారిశుధ్యం

-పట్టించుకోని అధికారులు
-సీపీఎం పార్టీ నాయకులు తన్నీరు క్రిష్ణార్జునరావు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 28**
మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఉన్న మురుగు కాల్వలు పూర్తిగా దెబ్బతిన్నాయి వాటిని వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని, డ్రైనేజీ లను నిర్మించాలని సీ పి యం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపై పారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిసంవత్సరం కాలనీలో డెంగీ జ్వరాలు వస్తున్నాయని దీంతో ప్రజలు చనిపోతున్నారని అయినా ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇకనైనా అధికారులు స్పందించి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతిరోజూ చెత్త వాహనాలు తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చెత్తను బయటకు తీయాలని కోరారు.పూర్తి స్థాయిలో పారిశుధ్యం పనులు చేపట్టాలని లేకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గంపల శ్రీనివాసరావు ,రామక్రిష్ణ,కోట దిలీప్,నల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 29 ఆగష్టు 2025

# బోనకల్ సిపిఎం పార్టీ కార్యదర్శి కిలారు సురేష్ ఆగడాలు అడ్డుకోండి....

**-సిపిఎం జిల్లా సెక్రెటరీ నాగేశ్వరరావు నిజాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది.....**

**-తమ మధ్య వివాదాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందినీలను లాగడం తగదు.....**

**-చొప్పకట్లపాలెం రైతులు నంజాల నాగేశ్వరరావు, నంజాల ఝాన్సీల ఆవేదన**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

భూ వివాదంలో నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, హై కోర్టు స్టే ఉన్నప్పటికీ అసత్య ఆరోపనలు చేయడం తగదని బోనకల్లు మండలం చొప్పకపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు నంజా ల ఝాన్సీ లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావుకు సూచించారు. గురువారం చింతకాని మండల కేంద్రంలో బోనకల్లు మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు, ఝాన్సీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ....... చింతకాని మండలం నా గులవంచ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 287/ఆ 1,287/ ఆ2 నంబర్లలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని అవసరాల నిమిత్తం భూమిని మా గ్రామానికి చెందిన చలమల హరికిషన్ రావుకు అమ్మచూపామన్నారు. ఇది అదునుగా ప్రస్తుతం బోనకల్ మండలం సిపిఎం కార్యదర్శిగా ఉన్న కిలారి సురేష్ బయాన అగ్రిమెంట్ అని చెప్పి అగ్రిమెంట్ పేపర్లలో స్వాధీన అగ్రిమెంటు రాసుకున్నాడని, నిరక్షరాక్షులమైన మేము ఆ విషయం తెలుసుకోలేకపోయామన్నారు. విషయం తెలుసుకున్న మా కుటుంబ సభ్యులు భయానా పైసలు వడ్డీతో సహా చెల్లించి ఇస్తామని చెప్పినా కూడా జిల్లా కోర్టుకెళ్లి కరోనా సమయంలో డిక్రి తెచ్చుకున్నారనీ వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న మేము సైతం గౌరవ తెలంగాణ హైకోర్టులో అతను తెచ్చుకున్న డిక్రీల అన్నింటిపై స్టే తెచ్చుకున్నామన్నారు. భూమి తమ ఆధీనంలోనే ఉందని కావాలని కిలారి సురేష్ అనే వ్యక్తి కొంతమంది అనుచరులతో పదే పదే అక్రమంగా నా భూమి లోకి ప్రవేశించి నన్ను నా కుటుంబ సభ్యులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని వారు వాపోయారు. గతంలో కూడా పలుమార్లు దౌర్జన్యానికి పాల్పడి కర్రలతో మాపై వారి అనుచరులతో దాడి చేపించిన చరిత్ర కిలారు సురేష్ దన్నారు. విషయం తెలుసుకోకుండా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పోలీసులపై, తమపై, కాంగ్రెస్ నాయకులు పై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని మాట్లాడాలని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో నేను సిపిఎం సభ్యుడిని పార్టీ మారానని కక్షగట్టి బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఇది ఎంతవరకు న్యాయమని జిల్లా సిపిఎం నాయకులను ప్రశ్నించారు. బోనకల్ మండలంలో కిలార్ సురేష్ చేస్తున్న ఆగడాలను తెలుసుకొని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా మా పొలాలను దక్కించుకోవాలని చూడడమే కాకుండా అభివృద్ధి ప్రదాత, పేదల సంక్షేమమే పరమాదిగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా మా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు పై కూడా వారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండి పాడిపంటలతో నిత్యం కళకళలాడాలని కోరుకునే భట్టి విక్రమార్కను విమర్శించే స్థాయి మీకుందా అంటూ నాగేశ్వరరావు ఝాన్సీలు ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే ఎవరికి అనుకూలంగా ఉందో తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని నిజాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ హైకోర్టు నంజాల నాగేశ్వరావు కి అనుకూలంగా ఇచ్చిన స్టే ని దాచిపెట్టి కిలారు సురేష్ తనకు అనుకూలంగా ఉన్న జిల్లా కోర్టు ఆర్డర్ ని మాత్రమే చూపిస్తూ సిపిఎం జిల్లా నాయకత్వాన్ని తప్పు దారి పట్టిస్తున్నాడు. ఇకనైనా చైతన్య వంతమైన జిల్లా నాయకత్వం కిలారు సురేష్ మోసాన్ని గ్రహించాలని కోరుతున్నాం.కిలారి సురేష్ సిపిఎం మండల కార్యదర్శి పదవిని అడ్డుపెట్టుకొని గ్రామంలో కూడా పలు అరాచకాలకు అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. హైకోర్టు స్టేను ఉల్లంఘించి పదేపదే అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న కిలారి సురేష్ ను కాపాడేందుకు సిపిఎం పార్టీ నాయకత్వం ప్రయత్నించడం దారునమన్నారు.లిపరిస్థితి ఇలానే కొనసాగితే బోనకల్ మండల సిపిఎం ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాం.కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నంజాల సుధాకర్, చందన తదితరులు పాల్గొన్నారు.

# రాయగూడెంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని రాయగూడెం లో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరారు.గురువారం మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో నంబూరి రామారావు ఆధ్వర్యంలో 60 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు.వీరికి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, నంబూరి రామారావు, కోసూరి సత్యనారాయణ, బైరు లక్ష్మినారాయణ, బోయిన కృష్ణయ్య, నంబూరి నరేందర్,లక్క తిరపయ్య,బ్రహ్మం, సురేష్,సారధి,రాంబాబు, ప్రేమ్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయాలలో ఓటర్ల జాబితా ప్రదర్శన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీ కార్యాల యాల వద్ద గురువారం ఓటర్ల జాబితా లను ప్రదర్శి ంచారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు ఫోటో కలిగిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. కాగా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే శుక్రవారం తెలియజేయవచ్చునని అధికారులు పేర్కొన్నారు. మండలం లోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి. యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ పర్యవేక్షించారు.మండలం లోని కోనాయిగూడెం లో పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్ జాబితా ను ప్రదర్శించారు. తిగుళ్ల భాస్కర్,కస్తాల గోపయ్య,బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.కొత్తకొత్తూరు లో మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు... పొంగిపొర్లుతున్న ఏదులపురం చెరువు..

**. పలు కాలనీలను నిలిచిన భారీ వర్షం నీరు**



**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్:**

ఏదులాపురం మున్సిపాలిటీ లో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం చెరువు పొంగి ప్రవహించడంతో ఆ ప్రభావం చెరువు దిగువన ఉన్న పలు కాలనీలపై పడింది. బుధవారం రాత్రి ఆకస్మికంగా వరద పెరగడంతో వరంగల్ క్రాస్ రోడ్డు సమీపంలోని కేబిఆర్ నగర్, ఏదులపురం ఎస్సీ కాలనీ, శ్రీరామ్ నగర్, అయోధ్య నగర్ కాలనీలకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఒక్కసారిగా ఇండ్లను వరద నీరు చుట్టుముట్టడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్పటికే రాత్రి కావడంతో సహాయక చర్యలకు కొంత ఇబ్బంది ఏర్పడింది. స్థానిక నేతలు కొందరు సకాలంలో స్పందించి జేసీబీల సహాయంతో కాలువను తవ్వించి నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు.గురువారం ఉదయం వరకు సైతం కాలనీలలో వరద నీరు పొంగి ప్రవహించడంతో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. జేసీబీల సహాయంతో ఎక్కడికి అక్కడ గండ్లు కొట్టించి వరద నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు. కాగా నెల రోజుల క్రితమే ఏదులాపురం చెరువుకు సంబంధించిన కాల్వ శుభ్రం పనులను మున్సిపాలిటీ చేపట్టింది. సుమారు రూ.10 లక్షల వ్యయంతో కాల్వ శుభ్రం చేసే పనులు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని స్థానికులు గెట్టిగా ఆరోపించారు. కాల్వ ఆక్రమణకు గురి కావడంతోనే ఇలాంటి పరిస్థితి వస్తుందని, ఇప్పటికైనా మున్సిపల్, సంబంధిత ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి లోతట్టు ప్రాంత ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జలార్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని చెప్పారు. వర్షాలు కారణంగా పశువులు ప్రమాదానికి గురికాకుండా చూడాలని, వాటిని మేత కోసం బయటకు వదలకుండా యాజమానులు జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు.

# వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించిన

**:- ఎమ్మార్వో కె.వి శ్రీనివాస్**

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

వైరా మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో పలు ప్రాంతాలు జలమయ్యాయి. మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో అమరావతి హైవే నిర్మాణ పనుల కార్మికులు వరద ముంపునకు చిక్కుకోవడంతో వారిని ఎమ్మార్వో కె.వి శ్రీనివాసరావు సిబ్బందితో సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం గ్రామ కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తనకు అందజేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.గ్రామంలో ముందస్తు చర్యల కోసం రెండు పంచాయతీ ట్రాక్టర్లను సిద్ధంగా ఉంచారు.



# హై లెవల్ వంతెనను నిర్మించండి... సిపిఎం డిమాండ్

**-తాసిల్దార్ కి వినతి**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

పల్లిపాడు నుండి ఏన్కూర్ భద్రాద్రి కొత్తగూడెం వైపు వెళ్లే రహదారిపై హై లెవెల్ వంతెనను నిర్మించాలని సిపిఎం పార్టీ ఆద్వర్యంలో పగిడేరు వాగు వద్ద ధర్నా చేశారు.లో లెవల్ వంతెన వల్ల ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల పల్లిపాడు లాలాపురం సమీపంలో గల పగిడేరు అంజనాపురం,జన్నారం సమీపంలో ఉన్న నిమ్మ వాగు రహదారిపై వరద ప్రవహించటం వల్ల ప్రయాణికులు,రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మలుపల్లి గ్రామ సమీపంలో వున్న వాగు వల్ల కొణిజర్ల,మల్లుపల్లి,రామనరసయ్య నగర్ గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే హై లెవెల్ వంతేన నిర్మించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని, వ్యాధులు ప్రబలకుండా పారిశుద్య కార్యక్రమాలు ఏప్పటికప్పుడు చేయాలని కోరుతూ తాసిల్దార్ నారపోగు అరుణ కి ఎంపీడీఓ రామిరెడ్డి ఉపేందరయ్య కు గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ,పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్ల కుటుంబరావు, చింతనపు చలపతిరావు, మండల నాయకులు బోయినపల్లి శ్రీనివాసరావు అన్నారపు వెంకటేశ్వర్లు, కంటేపూడి ఆనందరావు,గోపాల్ రావు,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి..!

**– ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి..!**
**-మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని అందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు గ్రామాల్లో నిత్యం పర్యటించాలని ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు గ్రామాల్లో నివాసం ఉండి వర్షాకాలంలో కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని ఆదేశించారు. లేకుంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని వారికి సలహా సూచనలు ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని గ్రామాల్లో వినియోగదారులకు పంట పొలాల్లో రైతులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు నిండి రైతుల పంట పొలాలు మునిగిపోయాయని అలాంటి వాటిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అధికారులు అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగు నీరును అందించడానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కృషి చేయాలని అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు చెరువులను పరిశీలించాలని సూచించారు. వర్షాకాలంలో పి ఆర్, ఆర్ అండ్ బి, హౌసింగ్, ఐకెపి, ఉపాధి హామీ పథకం అధికారంతోపాటు ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కామేపల్లి, కొందాయి గూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయలు వీరభద్రం, డి హనుమంతరావు, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఎస్సై సాయి కుమార్, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు - మట్టి గణపతి ముద్దు'

**-మధిర సిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు**
**– అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి**



**మధిర సూర్య మేజర్ న్యూస్**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు – మట్టి గణపతి ముద్దు అంటూ బుధవారం వినాయక చవితి సందర్భంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి ఆధ్వర్యం లో అస్సోసియేషన్ సభ్యులు అందరు కలిసి మట్టి గణపతి ని ప్రతిష్టించి పూజించారు. ఈ సందర్భంగా జంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ హైందవ పండుగలలో కొన్నిటిని కొన్ని ప్రాంతాల్లోనే నిర్వహించుకుంటారని.. ఒక్క వినాయక చవితి మాత్రం ప్రపంచంలోని హిందువులంతా ఒక్కటిగా జరుపుకుంటారని తెలిపారు. అంతటి విశిష్టమైన ఈ పండుగ శుభ తరుణానా మట్టి గణనాథుడిని మాత్రమే భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని సూచించారు. మట్టితో చేసిన గణపతి నీటిలో సులభంగా కరుగుతుందని ప్లాస్ట్ ఆఫ్ పారిస్ నీటిలో కరగక పర్యావరణానికి హాని కలిగిస్తుందన్నారు. కాబట్టి మట్టితో చేసిన వినాయకుని పూజించాలని ఆయన సూచించారు. పూజలతో ప్రారంభించి, నిమజ్జనంతో ముగిసే ఈ దివ్యోత్సవం మన జీవితాల్లో విజయానికి, శ్రేయస్సుకు మార్గాన్ని వేస్తుందన్నారు. వినాయకుని కరుణా కటాక్షంతో ప్రజలందరు విజయవంతమైన, సంపూర్ణ జీవితం గడపాలని గణపతిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులతోపాటు భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

# రహదారి ఇరుకు...ప్రాణాలు అరచేతిలో

**– మద్దులపల్లి పరిధిలో ప్రమాదాలు నిత్యం**



**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్:**

ఏదులాపురం మున్సిపాలిటీలో అత్యంత రద్దీ రహదారి మద్దులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుంచి కోదాడ క్రాస్ రోడ్డు వరకు నిర్మించిన ప్రధాన రహదారిలో నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంటుంది....నిన్న జరిగిన లారీ ప్రమాదం,నేడు బస్ లారీ ప్రమాదం ఉదాహరణలు..స్కూల్ దగ్గర నుండి పొన్నేకల్ స్టేజి వరకు విశాలంగా ఉన్న రోడ్డు స్కూల్ దగ్గరకి రాగానే దాదాపు 5 అడుగులు తగ్గుతుంది..రెండు భారీ వాహనాలు( లారీ o లారీ , లారీ o బస్ , లారీ o కారు ) ఇలా ఏ రెండు వాహనాలు ఒకే సమయంలో ప్రయాణించే అవకాశం లేదు,అదే సమయంలో బైక్ మీద వెళ్ళే వారికి కనీసం రోడ్డు మార్జిన్ కూడా లేకుండా పోయింది... ద్వి చక్ర వాహనాలకు అత్యంత ప్రమాదకరంగా రహదారి ఇరుకుగా ఉన్నది..పక్కన ఏదైన పెద్ద వాహనం అతి వేగంతో వస్తుంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బండి నడవాల్సిన పరిస్థితి నెలకొంది...సెంట్రల్ డివైడర్ వేయకముందే కొంచెం బాగుండేది..కానీ సెంట్రల్ డివైడర్ వేసిన తర్వాత వాహనాలకి మార్జిన్ కూడా సరిపోవడం లేదు..కనీసం ఉన్న రోడ్డుకి 5 అడుగులు అటూ ఇటూగా వెడల్పు చేస్తేనే భద్రత ఉంటుంది...ఖమ్మం నుండి హైదరాబాద్ కు ఇదే ప్రధాన రహదారి కావడ ంతో విపరీతమైన ట్రాఫిక్ నెలకొంది..పొన్నేకల్ వద్ద హైవే దిగిన తర్వాత అదే వేగంతో వచ్చే వాహనాలకు మద్దులపల్లి పాఠశాల వరకు బాగానే ఉన్నా అక్కడ నుంచి కోదాడ క్రాస్ రోడ్డు వరకు రహదారి విశాలంగా లేని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి..ఇప్పటికైనా అధికా రులు స్పందించి ప్రమాదాల నివారణకు రహదారి వెడల్పు చేయవలసిందిగా వాహనదారులు కోరుతున్నారు.



# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

**– మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు**



**మధిర సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మరో రెండు రోజుల వరకు భారీ వర్షాలు కురువనున్నట్లు తెలిపారు. వాతావరణం శాఖ ఇచ్చిన సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరూ బయటకు వెళ్లవద్దన్నారు. వ్యవసాయ పనులు, చేపలు పట్టడం, పశువులు, గొర్రెలను మేపేందుకు తీసుకుని పోవద్దని సూచించారు. అలాగే పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లలో ఉంటే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. వాగులచెరువులు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని వారు పోలీస్, విద్యుత్ శాఖ వారి సూచనలను తప్పక పాటించాలని తెలిపారు. వరదల వల్ల సాధారణ ప్రజలకు గాని గణేష్ మండపాల నిర్వాహకులు గాని ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినచో ఈ క్రింది నెంబర్లకు సంప్రదించాలని సూచించారు మధిర మున్సిపల్ ఆఫీస్ 9492967673 మధిర తాసిల్ కార్యాలయం 9908705848 ఎండిఓ ఆఫీస్ 9441421435

# వినాయక చవితి పూజల్లో దేవభక్తుని కిషోర్ బాబు దంపతులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** వినాయక చవితి పర్వ దినం సందర్భంగా గోపాల పురం 8వ డివిజన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సూప ర్ స్టార్ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు - విజయ దంపతులు స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ నవరాత్రు లలో ప్రజలందరూ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలు దరూ సుఖ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వినా యక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, బం ధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితా ప్రదర్శన



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం కార్యదర్శులు ఓటరు జాబితాను ప్రదర్శించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆర్. రమాదేవి, ఎంపీవో సుబ్రమణ్య శాస్త్రీ ఓటరు జాబితాలను ప్రదర్శించారు. వార్డుల వారీగా ఓట్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రదర్శించి, వాటి పై అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ వరకు ఆయా పంచాయతీల కార్యదర్శులు స్వీకరించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వరద, వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**
**-అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్





దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావ ద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్య ంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉదృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పొరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**– జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కీలక సూచన**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదులో ఉన్న మంత్రి తుమ్మల జిల్లా అధికారులకు ఫోన్లో కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వాగులు, కల్వర్టులపై నీటి ప్రవాహం ఉంటే రాకపోకలు నిషేధించాలని, చెరువులు కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విద్యుత్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడాలని మంత్రి తుమ్మల కీలక ఆదేశాలను జారీ చేశారు. అలాగే జిల్లా ప్రజలకు కూడా మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు.

# ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ

**– జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కారేపల్లి మండలం కి చెందిన టువంటి తెలంగాణ ఉద్యమ కారుడు జడల వెంకటేశ్వర్లు దశదినకర్మ సందర్భంగా నేడు వారి గృహం నందు జడల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ %ద% జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడల వెంకటేశ్వర్లు తెలంగాణ సాధనలో ప్రత్యేక పాత్ర పోషించాడని ఆయన లేని లోటును ఎప్పటికీ పూడ్చలేమని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ జడ్పీటీసీ జగన్, గిరిబాబు, ఎస్ కే గౌసిద్దీన్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# 30 వ డివిజన్ లో సీసీ రోడ్లు డ్రైన్లు నిర్మించాలి

**– సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ .హిమామ్.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
30 వ డివిజన్ లో సీసీ రోడ్లు డ్రైన్లు నిర్మించాలి అని సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్ అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 30 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి ఆ సమస్యపై సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్ మాట్లాడుతూ ఖమ్మం 3 టౌన్ లో స్థానిక 30 వ డివిజన్లో మంచికంటి నగర్ 2 పంపింగ్ వెల్ రోడ్ లో మరియు పెద్దమ్మ తల్లి గుడి ఏరియా లో సీసీ రోడ్లు సైడ్ కాలవలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. సైడ్ కాలువ లో లేక అక్కడే నీరు బురద చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు విపరీతంగా ఉంటున్నాయి. దానివలన ప్రజలకు విష జ్వరాలు ప్రబలుతున్నాయి. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వెంటనే సైడ్ డ్రైన్లకు నిధులు కేటాయించి సిసి రోడ్లు సైడ్ కాలవలు నిర్మించాలని అంతేకాకుండా దోమల ఫాగింగ్ మిషన్ కూడా కొట్టించాలని దోమల



మందు కూడా ఫాగింగ్ ను వార్డులలో తిరగడం లేదు దీని వలన కూడా దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి కావున వెంటనే దోమల మందును కూడా వార్డులలో తిప్పాలని మందును కొట్టించాలని ఫాగింగ్ మిషన్ తిప్పాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఇప్పుడు విపరీతంగా వర్షాలు కురిసే కాలం వర్షాలు కూడా నిండుగా కురుస్తున్నాయి మున్నేరు పరివాహక ప్రాంతాలలో ఉంటున్న ఇండ్లవారికి అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలు మరియు సురక్షిత స్థావరాలను సిద్ధంగా ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు యర్రా నగేష్, మహిళా సంఘం నాయకురాలు తుపాకుల రమ, షేక్ మదర్ సాహెబ్, నర్రా శ్రీకాంత్, సుజాత పాల్గొన్నారు.

# భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలు ప్రమత్తంగా ఉండాలి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోనకల్ తహశీల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. గురువారం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా మరో నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురువనున్నట్లు తెలిపారు. వాతావరణం శాఖ ఇచ్చిన సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్తలు పాటించా లన్నారు. మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరూ బయటకు వెళ్ళవద్దన్నారు. వ్యవసాయ పనులు, చేపలు పట్టేవారు, పశువులు, గొర్రెలను మేపేందుకు వెళ్ళవద్దని సూచించారు. అలాగే పాత ఇండ్లలో, కూలిపోయే ఇళ్లలో నివాసం ఉంటే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. వాగుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

# భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా మధిర నియోజక వర్గంలోని చెరువులు, వాగులు, మున్నేరు నది వరద ఉధృతికి ఉప్పొంగి పరవళ్లు తొక్కుతున్నాయి. వరద ఉధృతి వల్ల మండలం లోని వివిధ గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి.

పెద్దబీరవల్లి, జానకీపురం, చిన్న బీరవల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పొలాలు వరద ఉధృతకి నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. బోనకల్, ముష్టికుంట్ల, రావినూతల గ్రామాల్లో పత్తి పైర్లు వర్షపు నీటిలో మునిగాయి. పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసిన



రైతులకు పంట చేతికొచ్చిన సమయానికి అకాల వర్షాల వల్ల పూర్తిస్థాయి లో దెబ్బతి నడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారిలో రామకృష్ణాపురం వద్ద ఉన్న కల్వర్టు పైనుంచి వరద నీరు ప్రవహిస్తుంది. ఈ కారణంగా ఈ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు..

**–మహమ్మద్ ఆర్షియా జబీన్, మహమ్మద్ మోయిాజ్ శామ్రోజ్ వివాహ మహోత్సవ వేడుకకు హాజరై బ్లెస్సింగ్స్ అందజేసిన ఆర్ పి వి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి, మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



రాజ్యాంగ పరిరక్షణ వేదిక కూసుమంచి అధ్యక్షులు మహమ్మద్ కలీమ్ కుమార్తె మహమ్మద్ ఆర్షియా జబీన్, మహమ్మద్ మోయిాజ్ శామ్రోజ్ వివాహ మహోత్సవ వేడుక గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈవేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి, మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ మండల ఇంచార్జ్ జహంగీర్, హుస్సేన్ అలి, కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి మౌలానా. తలహా రాశిద్, సయ్యద్ ఖాజా మొహియుద్దీన్, మహమ్మద్ తౌసిఫ్, డాక్టర్ అబ్దుల్ ఖలిక్, మహమ్మద్ ఆసిఫ్, జర్నలిస్టులు జాని పాషా, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు..

# దరిపల్లి లో ఘనంగా బీటెక్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజీలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ శ్రీమతి మానస గారు, టేకులపల్లి జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ శ్రీమతి రత్న బాయ్ గారు, అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, "విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డేర్ కాలేజ్ ఒక మార్గదర్శక వేదిక. విద్యార్థుల విజయమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ శ్రీమతి మానస గారు మాట్లాడుతూ, "విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే విజయ శిఖరాలను అందుకో గలరు" అని సందేశం ఇచ్చారు.



జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ శ్రీమతి రత్న బాయ్ గారు మాట్లాడుతూ, "క్రమశిక్షణతో కూడిన విద్య డేర్ కాలేజీలోనే సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్ఇ హెచ్ఓడి శ్రీమతి ప్రియాంక గారు, ఈసి హెచ్ఓడి శ్రీమతి మానస రాజు గారు, ఏవో శ్రీ చిరంజీవి గారు, %ణణఖ +ఫ్% ఇన్చార్జి శ్రీనివాస్ మరియు ప్రసాద్ గారు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, సిఎస్ఇ హెచ్ఓడి శ్రీమతి ప్రియాంక, ఈసిఈ హెచ్ఓడి శ్రీమతి మానస, కళాశాల ఏవో చిరంజీవి, %ణణఖ +ఫ్% ఇన్చార్జి శ్రీనివాస్ మరియు ప్రసాద్, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు, పుల్లయ్య, రవికుమార్, రవి, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రీనివాస్, శ్రావణి, మమత రహమతుల్లా, రాంబాబు, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు..సమాజహితుడు..జడల వెంకటేశ్వర్లు..

## –సంస్మరణ సభలో వక్తలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి ఆగష్టు 29)సమాజహితుడు తెలంగాణ ఉద్యమనేత అమరజీవి జడల వెంకటేశ్వర్లు అని వివిధ పార్టీల నాయకులు కొనియాడారు. గురువారం మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ సభ కారేపల్లిలో జిన్నింగ్ మిల్‌లో జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు, అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ లు అన్నారు. కమ్యూనిజం భావంను బలంగా నమ్మే అమరజీవి జడల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమంలో ధైర్యంగా ముందుండి పోరాడారన్నారు. కారేపల్లిలో అన్ని వర్గాలను కదిలించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన తర్వాత కూడా ప్రజా సేవకు అంకితమైన మహా నేత జడల అని అన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంత ప్రజలందరికి తీరనిదన్నారు.

లఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సోసైటీ చైర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, పుచ్చకాయల వీరభద్రం, న్యాయవాది నర్సింగ్ శ్రీనివసరావు, సీపీఐ(ఎం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం వీరేందర్, హన్మకొండ రమేష్, ఎస్‌కె.గౌసుద్దీన్, భూక్యా చందు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు,బానోత్ దేవ్లానాయక్,అడ్డగోడ ఐలయ్య,బానోత్ రాంమ్మూర్తి,మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు, ఆదెర్ల రాములు,బోళ్ల రమేష్,మాస్ లైన్ నాయకులు గుగులోత్ తేజ్యానాయక్, యాదవ్ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్,మలిదు వెంకటేశ్వర్లు యాదవ్ కడారి వెంకట్ యాదవ్, దేగల ఉపేందర్ యాదవ్,పల్లపాటి ఉపేందర్ యాదవ్, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నివాళ్లు అర్పించిన ఎంపీ,ఎమ్మెల్సీలు**

ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ వద్దిరాజు రవీచంద్ర,ఎమ్మెల్సీ తాత మధులు హాజరైనారు. జడల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట దిండిగల రాజేందర్,లాకావత్ గిరిబాబు,వాంకుడోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు అగ్ని వీర్ నియామక ర్యాలీ నిర్వహణ......

**–జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సెప్టెంబర్ 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు అగ్ని వీర్ నియామక ర్యాలీ చెన్నై తాంబరంలోని ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్ లో నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నిపద్ భారత వైమానిక దళంలో క్లరికల్/టెక్నికల్ క్యాడర్ లలో కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు అవివాహితులై ఉండాలని, ఇంటర్ పాస్ లేదా మూడు సంవత్సరాల డిప్లొమా ఇంజనీరింగ్ కోర్స్ ఉండాలని, ఎత్తు 152 సెంమీ ఉండాలని, వయస్సు 17 1/2 నుంచి 21 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. సెప్టెంబర్ 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు సెలక్షన్స్ సెంటర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ తాంబరం చెన్నైలో అగ్ని వీర్ నియామక ర్యాలీ నిర్వహించడం జరుగు తుందని ఆసక్తిగల మహిళ అభ్యర్థులు https://agnipathvayu.cdac.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ లు సరఫరా కొరకు ఆగస్టు 31 లోపు టెండర్లు దాఖలు చేయాలి....

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

5 డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ లు సరఫరా చేయడానికి ఆగస్టు 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సీల్డ్ కవర్ టెండర్లను ఆఫ్ లైన్ పద్ధతిన ఆగస్టు 31 సాయంత్రం 5 గంటల్లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని, 31 లోగా దాఖలైన టెండర్ లను సెప్టెంబర్ 1న మధ్యాహ్నం 3.00 గంటలకు ఫైనల్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# క్రీస్తులో దీనమ్మ(నాగరత్నం) వయస్సు(95)మృతి

**–ఈ లోకం ఎవరికి స్థిరం కాదు పరలోకమే స్థిరం**

**–స్థానిక సంఘ కాపరి నామ పౌలు(శ్రీనివాస్)**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో దేవుని పరిచర్య చేస్తున్న దైవ సేవకులు పాస్టర్ ఉటుకూరి జాన్ సుధాకర్ తల్లి దీనమ్మ(నాగరత్నం) ప్రభువైన ఏసుక్రీస్తు నందు మృతి చెందారు. ఆమెకు నలుగురు కుమారులు. ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామం లో ప్రత్యేక ప్రార్థనలతో అంతిమయాత్రని కొనసాగించారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి నామ పౌలు మాట్లాడుతూ...ఈ లోకం ఎవరికి స్థిరం కాదు, పరలోకమే స్థిరం అని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు యేసు నందు భయభక్తులు కలిగి పరలోకము స్థిరమని నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, స్నేహితులు అంతిమయాత్రలో పాల్గొని కన్నీరు విడిచారు. అంతిమయాత్రలో ప్రత్యేక ప్రార్థన పాటలతో కొనసాగించారు.

# రైఫిల్ షూటర్ మారియాకు మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జ్ తుబూరు దయాకర్ రెడ్డి శుభాకాంక్షలు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ కూసుమంచి మండలం కు చెందిన రైఫిల్ షూటర్ మారియా తమ బంధువు అర్షియా జబీన్ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు.. ఈ వేడుకకు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి రైఫిల్ షూటర్ మారియాను అభినందించారు. శిక్షణలో ఉన్న మారియా భవిష్యత్తులో భారతదేశం తరపున తన ప్రతిభను చూపి తెలంగాణ రాష్ట్రానికి భారతదేశానికే వన్నె తేవాలని కూసుమంచి ఖ్యాతిని ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు.. ఈసందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ, రైఫిల్ షూటర్ మారియా తండ్రి ఖదీర్ లు మారియా భారత దేశ తరపున ఆడే విధంగా.. శిక్షణకు చెందిన ప్రభుత్వ సహకారాలను అందించే విధంగా మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లి మారియా క్రీడా ప్రతిభను భారతదేశ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు పెంపొందింప చేసేలా కృషి చేయాలని వారు కోరారు అందుకు స్పందించిన తుబూరు



దయాకర్ రెడ్డి మారియా క్రీడా శిక్షణ ప్రభుత్వ తోడ్పాటు అంశాన్ని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లి తమ నియోజకవర్గ యువతీ రైఫిల్ షూటర్ మారియా క్రీడ ఆసక్తి అనుగుణంగా భారత దేశ క్రీడాకారిణిగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జానీ పాషా చక్రవర్తి తదితరులున్నారు..

# జిల్లా విద్యాశాఖాధికారిని మర్యాద పూర్వకంగా కలిసిన పి.ఆర్.టి.యు జిల్లా నాయకులు



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా విద్యా శాఖాధికారి గా పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) పి.శ్రీజ ను జిల్లా బృందం సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు నాయకత్వం లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఖమ్మం లో ఆకస్మికంగా కురిసిన భారీవర్షం వరదలు కారణంగా గత సంవత్సరం వాయిదా పడిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని ఈ సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజు జరగనున్న కార్యక్రమం తో పాటు నిర్వహించ వలసిందిగా కోరగా అసిస్టెంట్ కలెక్టర్ అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో

ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు , జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొందలపాటి కృష్ణారావు గారికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వదిన పువ్వాడ జయశ్రీ తండ్రి గారు బొందలపాటి కృష్ణారావు గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈరోజు వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,సతీమణి వసంత లక్ష్మి మరియు కుటుంబ సభ్యులు. కృష్ణారావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు,దండా జ్యోతిరెడ్డి, చిరుమామిళ్ల నాగేశ్వరరావు,మండల అధ్యక్షులు వీరునాయక్,నాయకులు సిరిపురపు సుదర్శన్,మచ్చా నరేందర్,బోజెండ్ల రామ్మోహన్,వల్లభనేని రామారావు,మాటేటి కిరణ్,దయాకర్,బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకై జీవితాన్ని అంకితం చేసిన మందా రామారావు

**-"మందా రామారావు, గౌడ జాతి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారు" -అమరగాని వెంకన్న గౌడ్**



**ఖమ్మం బ్యూరో, సూర్య:**

ఖానాపురం హవేలీకి చెందిన మందా రామారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బండి నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ "మందా రామారావు తన జీవితం మొత్తం గౌడ జాతి హక్కుల కోసం అంకితం చేశారు. అత్యంత చిన్న వయసులోనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ, గ్రామ గ్రామాన గౌడ సమాజాన్ని ఒకతాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం నిరంతర పోరాటం చేశారు. రామారావు ఆశయం నెరవేరడం అంటే బహుజన రాజ్యం స్థాపన" అని అన్నారు. అతను మన మధ్య లేకపోయినా, ఆయన ఉద్యమ స్ఫూర్తి ఎల్లప్పుడూ మన ముందుంటుందని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తి నెహ్రూ గౌడ్, బండి నాగేశ్వరరావు, మరికంటి వెంకట్ గౌడ్, గోపా ఉపాధ్యక్షులు తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "పెరుమాళ్ళ అనంతరాములు "దశదిన"కార్యక్రమాల్లోపాల్గొన్న

## :-డాక్టర్ కాపా మురళీకృష్ణ

**వైరా సూర్య ఆర్సి:-**

వైరా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తండ్రి గురువారం వాసవి కళ్యాణ మండపంలో జరిగిన దశదిన కార్యక్రమాల్లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని పెరుమాళ్ళ అనంత రాములు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు లయన్స్ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు చెరుకూరి శ్రీనివాసరావు చింతలపూడి వెంకటేశ్వరరావు పెనుగొండ ఉపేందర్ రావ్ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.



# ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రముఖులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ దృష్ట్యా ఎంపీ రవిచంద్రను గురువారం సాయంత్రం ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు ఈ.రంగనాథ్, కార్యదర్శి కూరపాటి మంజుల, ఉపాధ్యక్షులు మోత్కురి గోపాలరావు,కోశాధికారి వజినేపల్లి రవి,దమ్మాలపాటి నగేష్, సత్యప్రసాద్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ వద్దిరాజు వినతిపత్రాన్ని పరిశీలించి వెంటనే స్పందిస్తూ వరంగల్ ప్రాంత ముఖ్య ప్రాంతీయ మేనేజర్ టీ.ఏన్.నఫ్సద్ కు ఫోన్ చేసి డీలర్స్ ఎదుర్కొంటున్న సమస్యల్ని సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా కోరారు. తమ విజ్ఞప్తి పట్ల వెంటనే స్పందించిన ఎంపీ రవిచంద్రకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు యూరియాని అందించండి

## సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** రైతులకు యూరియాని అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ నాయకులు డిమాండ్ చేసారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు సకాలంలో యూరియా అందించాలని సిపిఐ శ్రేణులు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. అన్తరం నాయకులు మాట్లాడుతూ పలు పంటల సాగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో యూరియా కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోజంతా క్యూలలో నిలబడి యూరియా ఒక బస్తా కోసం ఎదురుచూపులు చూడాల్సి వచ్చిందని, ఏప్రిల్ ఆగస్టు మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూరియా కోటాలో దాదాపు మూడు లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి అందలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారనీ. సకాలంలో పంటలకు అవసరమయ్యే యూరియా సరఫరా చేయటంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం పట్ల రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉందన్నారు. యూరియా కొరతను యుద్ధ ప్రాతిపదికన తొలగించటానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. యూరియా కొరతను అడ్డుపెట్టుకొని అనేక చోట్ల బ్లాక్ లో అమ్ముతున్నారనీ, ప్రైవేట్ వ్యాపారులు బస్తాకు 70% దాకా అదనంగా వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారనీ ఆరోపించారు. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సత్వరం మరమత్తు చేసి యూరియా కొరతను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వరావుపేట మండల రైతు సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జ్యూడిషల్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు చేపట్టిన దుర్గా భవాని



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్ గా దుర్గాభవాని గురువారం కోర్ట్ ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోబార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసల శ్రీనివాసా చారి, న్యాయవాదులు పుష్ప గుచ్చముతో సన్మానించారు. మేజిస్ట్రేట్ దుర్గా భవాని హైదరాబాద్‌లో పాఠశాల విద్యను కేంద్రియ విద్యాలయం, గోల్కొండలో పూర్తి చేశారు. సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్, బేగంపేట లో బి.కాం ఆనర్స్ చేశారు. తల్లిదండ్రులు ఇద్దరూ న్యాయవాదులే కావడంతో చిన్ననాటి నుంచే న్యాయరంగంపై ఆసక్తి పెంచుకున్నారు. కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను వదిలి న్యాయవృత్తిని ఎంచుకొని, మేజిస్ట్రేట్ కావాలన్న సంకల్పంతో ముందుకు సాగారు. తన విద్యా, వృత్తి ప్రయాణంలో గురువులు, ఉపాధ్యాయులు, సహకారం, స్నేహితులు, ముఖ్యంగా కుటుంబ సభ్యుల సహకారం తో ఈ స్థాయికి చేరుకున్నాని మేజిస్ట్రేట్ దుర్గా భవాని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని పెండేకంటి లా కాలేజ్ (మూడు సంవత్సరాల కోర్స్)లో ఎల్.ఎల్.బి. పూర్తి చేశారు. తరువాత హైదరాబాద్‌లోని వివిధ ట్రయల్ కోర్టులు, హైకోర్టులోనూ తన తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో ప్రాక్టీస్ చేస్తూ, సమాంతరంగా జ్యూడీషియల్ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. 2022 సెప్టెంబర్ 16న న్యాయవాదిగా నమోదు అయి, క్రమంగా కృషి చేసి, భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు జాయింట్ సెక్రటరీ బి. శారద, పేరాల వెంకటేశ్వర్లు, సౌజన్య కార్తీక్. ఇసంపల్లి శ్రీనివాస్, బండారు రమాదేవి, లక్ష్మన్, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు..

## మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై కొందరు కాంగ్రెస్ నాయకులు వారి స్థాయిని మరిచి విమర్శిస్తున్నారని విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్న జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి, నాయకులకు ఎదుటివారిని విమర్శించే అర్హత లేదని మండిపడ్డారు. ఇటీవల చండుగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ పిల్లర్ కుంగిన విషయాన్ని ప్రస్తావించడంతో దానికి జిల్లా అధ్యక్షులు పై కొంతమంది రాజకీయ అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి స్థాయిని మరిచి మా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల వాగ్దానాలలో భాగంగా మహిళలకు నెలకు రూ 2500, పింఛన్లు రూ 4 వేలకు పెంచుతామని చేసిన వాగ్దానాలను గాలికి వదిలేసి నిజాలు మాట్లాడిన వారిపై నిస్సిగ్గుగా మాట్లాడటం చౌకబారు రాజకీయాలు చేయడం తగదని అన్నారు. నిరుద్యోగ భృతి తో పాటు కళ్యాణ లక్ష్మితో లో తులం బంగారం ఇస్తామని వాగ్దానం చేసిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. ఇకనైనా విమర్శలు మాని ఇచ్చిన వాగ్దానాలపై దృష్టి సారించాలని హితువు పలికారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు, గూడా ముత్యాలరావు పసుపులేటి నాగరాజు, మహిళా నాయకురాలు పల్లపు శిరీష, నాగుల చందు, తంబళ్ల రవి, సోయం వెంకట్, దొడ్డా సతీష్, కారం రత్నకుమారి, సుజాత, తదితర పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది







## శిథిలావస్థలో ఉన్న గుండాల వసతి గృహాలకు మరమత్తులు చేపట్టాలి

## పిడియస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, హై స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయి వరకు ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. గురువారం గుండాల చేరుకున్న విద్యార్థి పోరబాట యాత్ర సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో విద్య అభివృద్ధికి 15% నిధులు కేటాయిస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7 శాతానికి మించి బడ్జెట్ ను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, శిథిలావస్థలో ఉన్న పాఠశాల, కళాశాల భవనాలకు మరమ్మత్తులు చేపట్టకుండా, మరుగుదొడ్లు రక్షిత మంచినీటి సమస్య, విద్యార్థులకు కంప్యూటర్ విద్య లేమి, ప్రహరీ గోడల సమస్యలతో మరమ్మతులు చేయాలని కొట్టుమిట్టాడుతున్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సింది పోయి మరింత సంక్షోభంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేస్తుందని అన్నారు. పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెలా శివ ప్రశాంత్, బానోత్ నరేందర్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కొత్త మెనూ రూపొందించారు గాని దానికి సంబంధించిన మెనూ ప్రకారం అందించడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల మండలం లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, షెడ్యూల్ కులాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, గురుకుల వసతి గృహాలలో మరుగుదొడ్ల దుర్వాసన వస్తున్నాయని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, బెస్ట్ అవేలబుల్ స్కీమ్ పెండింగ్ బిల్లులు 200 కోట్లు విడుదల చేయాలని, సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న కాస్మోటిక్, డైట్ బిల్లును విడుదల చేయాలని భద్రాచలం కేంద్రంగా లా కాలేజ్ ని, ఇల్లందు కేంద్రంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి పోరుబాటయాత్ర గుండాలకు చేరుకున్న సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు, మాచర్ల సత్యం, ఈసం శంకర్, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, మంగయ్యలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి మాట్లాడారు. అదేవిధంగా పిడిఎస్యు సంఘంలో పనిచేసిన పూర్వ విద్యార్థులు తౌడిశెట్టి నాగరాజు, యాసారపు తిరుపతి, రేహాన్ (చోటు) యాత్రకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బి.సాయి, రామ్ చరణ్, అబ్దుల్ గని, శ్రావణి, సంధ్య, హేమంత్, లోకేష్, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కొరత లేకుండా రైతులకు యూరియా అందించాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేసారు. అనంతరం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు గుగులోతు. రామ్ చందర్, మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఉన్నందున, తక్షణమే యూరియా కొరతను భర్తీ చేసి ,రైతులకు అందించాలని ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని రైతంగానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులు ,సకాలంలో యూరియా అందకపోవటంతో ,అప్పుల ఊబిలో కురుకుపోయే ప్రమాదం ఏర్పడిందని, ఈ పరిస్థితుల్లో సిపిఐ అనుబంధ ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా, అన్ని మండల కేంద్రము ఎదుట ధర్నాలు నిర్వహించి, వినతి పత్రాన్ని ప్రజా సంఘాల శ్రేణుల తో అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు, గుగులోతు శ్రీను, తేజావత్ మధు ,జినుక వెంకన్న ,తేజవత్ శ్యాం బాబు, సమ్మయ్య, లక్ష్మణ్ ,నరేందర్, గుగులోతు సోనీ, జోగా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గణేష్ మండపాలలో ఏర్పాటు చేసిన గణపతి దేవుని భక్తులు దర్శించుకున్నారు. హిందువులు ఏ కార్యక్రమాన్ని ప్రారంభించిన పూజలు, నోములు, వ్రతాలు చేసిన ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా కొనసాగాలని తొలి పూజ గణనాథుడికి చేస్తారు. విఘ్నాధిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటూ కులమతాలకు అతీతంగా జరుపుకోవడం వినాయక చవితి విశేషంగా చెప్పుకోవచ్చు.

# గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–** గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,భద్రాచలం సీఐ నాగరాజు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ముట్టడి



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** అఖిల భారత రైతు కూలి సంఘం సిపిఐ పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయంను గురువారం మండల సిపిఐ పార్టీ నాయకులు ముట్టడించి ధర్నా నిర్వహించారు. తదనంతరం రైతుల పలు సమస్యలపై తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించాలని రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎస్కె రహీం, మండల కార్యవర్గ సభ్యులు కుంట సహదేవ్, రేసు సురేందర్,వెంకటేశ్వర్లు, శ్రీను, రమేష్, సాయన్న, నారాయణ, రామకృష్ణ, వసంతరావు, కళ్యాణ్, రమేష్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇటుకలు అందించాలి





### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చర్యలు

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, ఉపాధి హామీ పథకం పనులకు నాణ్యమైన ఇటుకలను తక్కువ ఖర్చుతో అందించడానికి మణుగూరు మండలం దమ్మక్కపేట సమీపంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) వద్ద ఫ్లై యాష్ వినియోగంతో నాణ్యమైన ఇటుకలు తయారీ విధానాన్ని గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లాలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు ఉపాధి హామీ పథకం పనులలో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. ఫ్లై యాష్ వినియోగం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, ఉత్పత్తి తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాన్ని సమర్థవంతంగా వినియోగించి ఇటుకలని తయారుచేసి ఉపయోగించవచ్చని చెప్పారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా విస్తృతంగా ఇటుకలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ముఖ్యమైనది అని, ఇసుక, సిమెంట్, ఫ్లై యాష్, మట్టి (క్లే) మిశ్రమాలతో ఇటుకలు తయారీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలో, నాణ్యమైన ఇటుకలను అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. వీటిపై విస్తృత ప్రచారం జరగడం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున ఇటుకల తయారికి దోహదం అవుతుందని, తద్వారా లబ్ధిదారులు నేరుగా లాభపడగలరని తెలిపారు.ఈనెల 30న బీటీపీఎస్‌లో మూడు మిషన్ల ద్వారా వివిధ మిశ్రమాలతో నాణ్యమైన ఇటుకలను తయారుచేసే విధానంపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించడుతుందని, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణ పొందవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్‌లు, సూపర్డెంట్ ఇంజనీర్లు, పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, గృహ నిర్మాణ విభాగ ఇంజనీర్లు, తాసిల్దార్, ఎంపీడీవో, ఏపీవో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతాంగానికి సరిపడే యూరియా సరఫరా చేయాలి

### బూర్గంపాడులో సిపిఐ అనుబంధ రైతుసంఘం ధర్నా



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయాలని సిపిఐ అనుబంధ రైతు సంఘ ఆధ్వర్యంలో బూర్గంపాడు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బూర్గంపాడు తహశీల్దార్‌కు అందజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్ప వెంకటేశ్వరరావు (లడ్డా )జిల్లా రైతు సంఘం నాయకులు అలవాల సీతారామరెడ్డి మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని వారు అన్నారు.లేని పక్షంలో రైతులు నష్టాల బారిన పడే పరిస్థితులు ఏర్పడతాయని వారు పేర్కొన్నారు.అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అం దకపోవడంతో దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని వారన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివా సరావు, సిపిఐ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, ముదిగొండ బాలకృష్ణ, భీమా కుంజ నాగరాజు,బుక్య శ్రీను, సింగబోయిన వెంకటేశ్వ ర్లు,జగ్గయ్య, రాజేష,మలు సురు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అతి ఉత్సాహాన్ని అరికట్టాలి

### నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కమిటీపై చర్యలు తీసుకోవాలి

### మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా



**అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి ఇందిరమ్మ గృహాలకు నిర్మించినటువంటి కమిటీ అతి ఉత్సాహం చూపిస్తుందని, నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ గృహాలుమంజూరు చేశారని ఈ విషయంపై సిపిఐ నాయకులు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు కమిటీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో కొన్ని గ్రామాలలో కమిటీ పారదర్శకంగా ఎంపిక నిర్వహించలేదని, పేదవాడికి ముందూరు విషయంలో కమిటీ విఫలమైందని, అన్ని వర్గాల వారికి పథకం అందలేదన్నారు. కమిటీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి వారు నిర్దేశించిన వారికే ఇండ్లను మంజూరు చేయకుండా, ప్రభుత్వ అధికారి పర్యవేక్షణ జరిగిన తర్వాతనే లబ్ధిదారున్ని ఎంపిక చేయాలని, మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని దాని ద్వారానే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వేల్పుల మల్లికార్జున్, దంతాల జగదీష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి, పవన్ సాయి, దంతాల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

### గుండాల సి.ఐ. రవీందర్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని గుండాల సీఐ రవీందర్ సూచించారు. గురువారం ఇరిగేషన్ ఏ ఈ పృథ్వి తో కలిసి కొడవటంచ సమీపంలోని ఏడు మెలికల వాగును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని,ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే,స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని, అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మండల ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలి

**కనీస వేతనం నెలకు రూ 26వేలు అమలు చేయాలి**

**ఐఎఫ్‌టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు**



**ఇల్లందు ఆర్‌సి సూర్య (మేజర్ న్యూస్) -** కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్,స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని,కనీస వేతనాలు అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జాతీయ ఉపాధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు(ఎస్ వి)డిమాండ్ చేశారు.గురువారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో సింగరేణి,ఎన్టీపీసీ, ఎఫ్ సిఐ, ఈసీఐఎల్, బిడిఎల్, బిహెచ్ఇఎల్, గ్రామపంచాయతీ, మున్సిపల్,ప్రభుత్వ హాస్పిటల్స్ ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీం వర్కర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనాలు లేక,ఉద్యోగ భద్రత లేక పని గంటల భారంతో,పని స్థలాల్లో రక్షణ లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లలో గత పది,పదిహేను సంవత్సరాలుగా కనీస వేతనాల జీవోలు విడుదల కాలేదని అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది పరిశ్రమలు అత్యంత ప్రమాదకర స్థితిలో నిర్వహిస్తుండడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 7న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సుకు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొక్కు సారంగపాణి,జె. సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శిఎండి. రాసుద్దీన్,జిల్లా ఉపాధ్యక్షులు డి.ప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి డి.మోహన్‌రావు, టియుఎం చారి, మురళి, డి.నూనేశ్వరరావు, పల్లి సుధాకర్, ఏ. మహేందర్,సింగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..

**మాస్ లైన్ నాయకులు పండూరి సూటి ప్రశ్న..**





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -** రానున్న ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు గుడిసెలోకి వర్షపు నీరు చేరి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక వృద్ధురాలి కి కనీసం గూడు కూడా ఏర్పాటు చేయలేకపోయారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పండూరి వీరబాబు విమర్శించారు. దమ్మపేట మల్లారం కాలనీలోనికి చెందిన ఒక వృద్ధురాలు పందిరి ఏర్పాటు చేసి బరకాలు వేసుకొని జీవనం సాగిస్తుంటే తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు నీరు ప్రవహించి బరకాల గూడు కొట్టుకుపోయే పరిస్థితి ఉన్నప్పటికీ వృద్ధురాలిని పట్టించుకునే వారే కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుడారం వేసుకొని నివసిస్తున్న వృద్ధురాలికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతులకు సరిపడా యూరియా తక్షణమే అందించాలి

**యురియా సరఫరాలో కేంద్రం విఫలం**

**తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వ సవితి తల్లి ప్రేమ వీడనాడాలి**

**ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం.**

**రైతు సంఘం అధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా, తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియాను తక్షణమే అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా యూరియా కొరతను తక్షణమే నివారించాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి రైతులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ దారా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతు వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు ఇతర పంటలు విస్తృతంగా సాగు చేస్తున్న క్రమంలో సీజన్ ప్రారంభమై మధ్యకు చేరుకున్న పంటలకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంపై నరేంద్ర మోదీ సవితి తల్లి ప్రేమ వలన ఈ రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ రాజకీయ లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తమ అనుకూల రాష్ట్రాలకు సరిపడా యూరియాను సరఫరా చేసి తెలంగాణ రాష్ట్రానికి కోత విధించడం సరైందికాదన్నారు. రైతులు సాగు ప్రారంభించి వ్యవసాయ పనులు ముమ్మరంగా చేస్తున్నారని ఇటువంటి సమయంలో యూరియా అందకపోతే రైతులు నష్టాలకు గురై అప్పుల ఊబిలో కూరకపోయే ప్రమాదం ఉందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని రాష్ట్రానికి కేటాయించిన పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది పురుగు మందుల దుకాణదారులు తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు యూరియాను అమ్ముతూ రైతులను దోచుకుంటున్నారని, అధిక రేట్లకు అమ్ముతూ రైతులను దోచుకుంటున్న దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. జిల్లా రైతాంగానికి సరిపడా యూరియా అందించకుంటే జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట రూపకల్పన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, పాలకుత్పత్తిదారుల సంఘం జిల్లా నాయకులు గుండాల నాగరాజు, రైతు సంఘం నాయకులు నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, వైయస్ గిరి, డి చెన్నయ్య, మన్నెం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, గాజుల సత్యనారాయణ, పోలబోయిన వెంకటేశ్వర్లు, జార్పుల మోహన్, బాదావత్ శీను, నిట్ట అమృతరావు, చల్లా కృష్ణ, జక్కుల సురేష్, ఎడవల్లి కృష్ణ, చంచలపురి శ్రీను, సాయిలు వెంకన్న, లావుడియా చందూలాల్, సీతారాం, బాలాజీ, లాల్ సింగ్, కరీం, లక్ష్మీ, పద్మ, రమ్మలి తదితరులు పాల్గొన్నారు.

# అంకంపాలెం గణేష్ మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రసాదాలు స్వీకరించి మండపాలు వద్ద తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను కమిటీ వారికి తెలియజేశారు. మండపాలు వద్ద విద్యుత్ పలన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పైడి సాయికుమార్, యువజన అధ్యక్షుడు కాక రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకట్రావు, తాటి రాము, నందిగామ గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు అండగా- చిన్నారులకు తోడుగా...

**రూ 20 వేల విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ..**

**ఐటిడిఏ పిఓ బి,రాహుల్ చేతుల మీదుగా అందజేత...**



**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్ )-** మదర్ థెరిస్సా జయంతి నేపథ్యంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ భద్రాచల పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో గల కారుణ్య అనాధ ఆశ్రమంలోని పిల్లలకు రూ, 20,వేల విలువగల నిత్యవసర వస్తువులు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి, రాహుల్ చేతులమీదుగా పిల్లలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మాట్లాడారు.తల్లి,తండ్రులు లేని, అనాధ పిల్లలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తూ, విద్యాబుద్ధులు నేర్పుతున్న ఆశ్రమ నిర్వాహకులను సునీల్ ను అభినందించారు. అలాగే ఈ అనాధ పిల్లల కోసం రూ,20, వేల విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినందుకు ట్రస్ట్ నిర్వాహకులు అందించే సేవలను ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ కొప్పుల.మురళి మాట్లాడుతూ, కెనడాలో ఉంటున్న నా స్నేహితురాలు నల్లగట్ల రాధ ,నల్లగట్ల వెంటరామయ్య అందించిన ఆర్థిక సహకారంతో కారుణ్య అనాధ పిల్లల ఆశ్రమంలోని పిల్లలకు రూ 20 వేల విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసామని తెలిపారు. పిల్లల కోసం ఆర్థిక సహాయం అందించిన నల్లగట్ల.రాధ , నల్లగట్ల. వెంట్రామయ్య దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో ఎవరిది వారు చూసుకుంటున్న పరిస్థితులలో కూడా కెనడాలో ఉంటూ అనాధ పిల్లలకు మా వంతు సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.. భవిష్యత్తులో కూడా ఈ అనాధ పిల్లల ఆశ్రమానికి మా వంతు సహాయక సహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల మురళి , ట్రస్ట్ నిర్వాహకులు నవీన్, వంశీ , సాయి కుమార్, బాబాజీ , సోలా ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణంలో ఏర్పాటు చేసిన మండపాలను కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్కె సాబీర్ బాషా తో కలిసి సందర్శించారు. సీతారాంపట్నం వర్తక సంఘం ఏఐటియుసి యూనియన్ కాపు సంఘం రాంనగర్ ఫారెస్ట్ ఆఫీస్ రాహుల్ గాంధీ నగర్ తదితర ప్రాంతాలలో కొబ్బరికాయలు కొట్టి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా కోనేనైన మాట్లాడుతూ ఉత్సవాలను ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆయా కమిటీల ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగేటట్లు చూసుకోవాలని మతసామరస్యంతో ప్రజలంతా కలిసి మెలిసి ఉండేందుకు ఈ ఉత్సవాల దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు ముత్యాల విశ్వనాథం, పట్టణ సిపిఐ కార్యదర్శి సాయిబాబు ,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వెసంశెట్టి పూర్ణచంద్రరావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు శనిగరపు శ్రీనివాస్ ,రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## మర్రిమల్లారెడ్డి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** చత్తీస్గఢ్ లోని బోడగూడ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని గొల్ల గుప్పకు వలస వస్తున్న మైనర్ బాలిక ఆదివాసి యువతిని గత శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో ఎక్కించుకొని పాల్వంచ అటవీ ప్రాంతంలోనికి తీసుకెళ్లి అత్యాచారం చేయడం దురదృష్టకర సంఘటనగా భావిస్తూ ఆ నేరస్తులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఈరోజు ఆదివాసి నాయకులతో కలిసి ప్రభుత్వాన్ని కోరుతూ ఆదివాసి మహిళకు తగిన న్యాయం చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను, మండల ఆదివాసి జేఏసీ ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, ఆదివాసీ నాయకులు పాంద్రు రామకృష్ణ,గడ్డం ఏడుకొండలు, ఢిల్లీ ఏడుకొండలు,పూనెం మల్లయ్య, వీరన్న, సత్యం, తమ్మయ్య, వెంకన్న, చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణేశ విగ్రహాలు పంపిణీ




**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గణేష్ చతుర్థిని పురస్కరించుకుని మండల ప్రజలకు ఉచితంగా మట్టి గణేశ్ విగ్రహాలు పంపిణీ చేశారు. బుధవారం పూలమార్కెట్ వద్ద 125 విగ్రహాలు వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు చేతులమీదుగా వీటిని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ ప్రతి ఏటా పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ను నియంత్రించాలనే ఉద్దేశంతో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఏడాది దానిని కొనసాగించి ప్రజలందరూ ఆనందంగా జీవించాలని వారి ప్రయత్నాల్లో విఘ్నాలు తొలగాలని ఆకాంక్షించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బండారు నర్సింహారావు, వనమా రామకృష్ణ, కడవెండి విశ్వనాథ గుప్తా, చిట్టూరి శేషుబాబు, సముద్రాల కృష్ణమూర్తి, చిత్తలూరి రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# ఆదిదేవుడు వినాయకుని ఆశీస్సులు మనందరికీ కావాలి

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** ఆదిదేవుడు వినాయకుడి అనుగ్రహం, ఆశీస్సులు మనందరికీ కావాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వినాయక చవితి సందర్భంగా పాల్వంచ పట్టంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహ ప్రతిష్ఠా పూజల్లో కొత్వాల పాల్గొని, పూజలు చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచ యూత్ ఆధ్వర్యంలో, రాంనగర్ లో కాపు సంఘం ఆధ్వర్యంలో, యూత్ కమిటీ ఆధ్వర్యంలో, వడ్డుగూడెం లో షేక్ ఖాసీం ఆధ్వర్యంలో, బొల్లోరిగూడెం లో వర్తక సంఘం ఆధ్వర్యంలో, కాంట్రాక్టర్స్ కాలనీలో, రాహుల్ గాంధీ నగర్లో, శ్రీనగర్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి మహోత్సవ మండపాలను కొత్వాల సందర్శించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనం చేసే పనులను ఎలాంటి విఘ్నలు ఏర్పడకుండా గణేశుడు ఆడుకుంటారన్నారు. నిత్యం గణేశున్ని పూజిస్తే శుభాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మనోహర్, నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, బద్ది కిషోర్, కందుకూరి రాము, చింతా నాగరాజు, ఉండేటి శాంతివర్ధన్, లక్ష్మణ్, కాపా శ్రీను, అజిత్, చిన్న పండు, పెండ్యాల కృష్ణమూర్తి, చలవాది ప్రకాష్, సకినాల రాము, సాదం రామకృష్ణ, చావా శ్రీను, నాని, డిష్ ప్రసాద్, పొందూరి నరసింహారావు, కర్నాటి వేణు, గంధం నర్సింహారావు, కేశబోయిన కోటేశ్వరరావు, బాడిశ శంకర్ రావు, ఎన్పి నాయుడు, మల్లేష్ నాయుడు, ఎస్ కే ఖాసీం, వెంకటనారాయణ, డోలి శ్రీను, అన్వార్, శంకరన్న, సూర్యం, పుల్లారావు, ఉదయ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# బషీర్బాగ్ అమరవీరుల త్యాగాలు వృథా కాలేదు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు




**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) –** సిపిఐ పార్టీ మండల కార్యాలయంలో బషీరాబాద్ అమరవీరుల చిత్రపటాలకు నివాళు లర్పించిన జిల్లా కార్యవర్గ సభ్యులు కమిటీ వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాలను అవలంబించోద్దని, కరెంటు చార్జీలను పెంచొద్దని రెండువేల సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతాంగం చేసిన మహత్తర పోరాటం వల్ల నేడు కరెంటు చార్జీలు ఇంకా సామాన్యులకు అందుబాటులో ఉండటానికి కారణమని దాంట్లో అమరులైనటువంటి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లా త్యాగం వృధా కాలేదని,ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు లేకపోవడం, కరెంటు చార్జీలు కూడా పెంచడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే నాడు కమ్యూనిస్టు పార్టీలు ఇచ్చిన పిలుపునిందుకొని చలో హైదరాబాద్ కి వేలాది మంది రైతులు రాగ దానిని తట్టుకోలేని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరసనకారులపై గుర్రాలతో తొక్కించి పోలీసులతో కాల్పులు జరిపించాడని ఆ కాల్పుల్లో బాలకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, మరణించడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు వారి అమృత్వాన్ని గుర్తించి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రైతులకు అందుబాటులో ఉన్నది అని అంటే అది నాడు కమ్యూనిస్టు చేసిన పోరాటం వల్లేనని, కమ్యూనిస్టులు ఏం చేశారు అని అడిగే వాళ్లకు ఇదే ఒక సమాధానమని, అమరవీరులు చూపినటువంటి పోరాట స్ఫూర్తిని తీసుకొని రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, దంతాల జగదీష్, తెల్లం వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, జిల్ల నాగేంద్రబాబు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# రూ 3 కోట్ల 85 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం







**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో వివిధ గ్రామాలలో సుమారు రూ 3కోట్ల 85 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మండలంలో తురుమల గూడెం, ఆనందాపురం, మల్లెలమడుగు, రామచంద్రాపురం, సత్యనారాయణ పురంలో, ఆయా గ్రామాలలో వాటర్ ట్యాంక్స్, ఇందిరమ్మ గృహాలు పరిశీలన, గ్రామపంచాయతీ కార్యాలయం, హై లెవెల్ బ్రిడ్జి, సిసి రోడ్ల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను 80 శాతం పూర్తి చేసిందని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనిటువంటి పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని, సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు, ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందించడంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనిటువంటి ఈ పథకం అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. రానున్న కాలంలో ప్రతి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడంలో ముందుం టుందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినప్పటికీ నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్డబ్ల్యూఎస్, డిఈ బ్రహ్మదేవు, ఐటీడీఏ డివిల్సన్, పంచాయతీరాజ్ డిఇ,వెంకటేశ్వర్లు, ఏఈ చక్రధరచారి,ఏపీవో సీతారామయ్య, మనిధర్, ఎంపీడీవో రవీంద్రప్రసాద్, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ సిడిపిఓ రేవతి, వివిధ శాఖ అధికారులు, నెల్లిపాక సహకార సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ ,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ అమరవీరుల 25వ వర్ధంతి సభ



**భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)–** బషీర్ బాగ్ అమరవీరుల 25వ వర్ధంతి సభ వేడుకలు భద్రాచలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణం భద్రాచలం పట్టణంలో నిర్వహించిన బషీర్బాగ్ అమరవీరుల 25వ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడారు. బషీర్బాగ్ అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర విద్యుత్తు సవరణ చట్టం అమలుకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. బషీర్బాగ్ అమరవీరుల 25వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.జె రమేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పరిపాలిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విద్యుత్తు చార్జీలు పెంచడం జరిగిందని పెంచిన విద్యుత్ చార్జీ లోపు ఉపసంహరించుకోవాలని, నాడు సిపిఎం పార్టీ మరియు వామపక్ష,ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం జరిగిందని అన్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆ ఉద్యమాన్ని నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీవ్రంగా అనిచేందుకు ప్రయత్నించిందని, భాష్ప వాయు గోళాలు, వాటర్ ఫిరంగిలు, కాల్పులు జరిపి ముగ్గురి ప్రాణాలను పొట్టన పెట్టుకుందని అన్నారు. ఆనాడు జరిగిన ప్రజా ఉద్యమం ఫలితంగా నేటి వరకు విద్యుత్తు చార్జీలు పెంచడానికి ఏ ప్రభుత్వము సాహసించలేదని అన్నారు.. నేడు అదే తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ మీటర్లు పెడుతుందని దానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కేంద్ర విద్యుత్ సవరణ చట్టం లో భాగంగానే ఆంధ్రాలో మీటర్లు పెడుతున్నారని, తెలంగాణలో కేంద్ర విద్యుత్ సవరణ చట్ట%శీ% అమలును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర విద్యుత్ సవరణ చట్టం వలన రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వం చేతిలో కేంద్రీకరించబడతాయని అందుకోసం కేంద్ర విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కే బ్రహ్మచారి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, కొలగాని రమేష్,ఎస్ భూపేంద్ర రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి సరిపడా యూరియా వెంటనే అందించాలి



### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరత సమస్యను నివారించాలి

### రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** రైతాంగానికి సరిపడా యూరియా వెంటనే అందించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా కొరత నివారించాలని జిల్లా రైతు సంఘం ఆర్గనైజర్ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ అనుసంధాన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండల రైతు సంఘం అధ్యక్షులు కట్ట నాగయ్య అధ్యక్షతన, జిల్లా రైతు సంఘం ఆరుగనేజర్ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతుందని రాష్ట్రానికి ఇవ్వవలసిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పి, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేసి చేతులు దులుపుకుందని ఆరోపించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, చిన్న సన్నకారు రైతులు యూరియా కోసం లైన్లో నిలబడి ఎదురుచూపులు చూస్తున్నారని తెలిపారు. మండలంలో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఆకుకూరలు, కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయకపోవటం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని, రైతులు అప్పులు చేసి సాగు ప్రారంభించిన యూరియా అందకపోవటం వలన దిగుబడి సన్నగిల్లి నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, దళారి వ్యవస్థను అదుపు చేసి ప్రతి మండల రైతాంగానికి సరిపడా యూరియా సకాలములో సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని, అలాగే రైతులకు ఎరువులు, పురుగుల మందులు, వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనగడప గ్రామ పంచాయతీ శాఖ కార్యదర్శి నీడల సుధాకర్, రాంజీ, బాబు, మొన్న రమేష్, కట్ట వీరభద్రం, సిపిఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంకు "స్థల పరిశీలన"





బాబూ క్యాంప్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డిఈఓబి. నాగలక్ష్మి

**చుంచుపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)-** భవిత కేంద్ర సంబంధించిన స్థలం సేకరణకు గాను మండలంలోని బాబుక్యాంప్ గ్రామపంచాయతీ పరిధిలో గల బాబు క్యాంప్ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా భవిత కేంద్ర నిర్మాణానికి స్థల సేకరణ సంబంధించి మండల విద్యాధికారి బి బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్ర విద్యార్థుల సామర్థ్యంను, సంబంధించి స్థలమును పరిశీలించారు. అలాగే ప్రక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కూడా సందర్శించారు. స్కూలు ప్రక్కనే ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్‌ను, వ్యాయామ శాలను, పాత ఎంప్లాయిమెంట్ ఆఫీసు స్థలములను పరిశీలించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన వంటశాలను సందర్శించి స్వయంగా వంటలు ఏ విధంగా ఉన్నాయని రుచి చూసి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి. నీరజ, మండల అభివృద్ధి అధికారి సుభాషిని, మండల విద్యాధికారి బి. బాలాజీ, గ్రామ కార్యదర్శి వి. సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి, రైతులందరికీ వెంటనే అందించాలి



### సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి రైతులందరికీ యూరియా అందించాలని, కేంద్ర ప్రభుత్వం వివక్షను విడనాడాలని, రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరల అమ్మకాలను నివారించాలని సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ పార్టీ ,రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపుతుందని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను సరఫరా చేస్తామని చెప్పి,కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసి చేతులు దులుపుకుందని ఆరోపించారు. రాష్ట్రం లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, చిన్న,సన్నకారు రైతులు యూరియా కోసం లైన్ లో నిలబడి ఎదురుచూపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా ను కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరల కు అమ్ముతున్నారని,వీరిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయాలని, రాష్ట్రం లో రైతులు ఇబ్బందిపడకుండా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మండలంలో వరి ,పత్తి మిర్చి ,మొక్కజొన్న, ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్నా రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయలేకపోవడం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడం వలన దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాల్సిన యూరియాని వెంటనే పంపించాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా, మండల రైతాంగానికి సరిపడా యూరియాను సకాలంలో సరఫరా చేసి వారిని ఆదుకోవాలని, ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు బచ్చాల రామయ్య,మోడెం దాశరథి,సనప నర్సయ్య, ఇర్పా బుచ్చయ్య,ఎస్కే సమీర్,గడ్డం వంశి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ సి బి నగర్ ప్రజలు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం కార్పొరేషన్ 12 వార్డ్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఏర్పాటుచేసిన సిద్ధి వినాయక మండపం లో బుధవారం గణనాథుడు కొలువు తీరడంతో ప్రత్యేక పూజలు భాగంగా నిర్వహించారు. నవరాత్రుల్లో మొదటి రోజు ఘనంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథనికి ఇష్టమైన పిండివంటలతో అర్చనలతో అత్యంత వైభవంగాపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగినదని ఆలయ సిద్ధి వినాయక ఆలయ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ విఘ్నేశ్వరుడి ఆశీస్సుల తో ఎల్లప్పుడూ సుఖశాంతు అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తజనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అలుగు ప్రవాహాన్ని పరిసలించిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అంకంపాలెం, కోడిశలగూడెం మార్గ మధ్యలో గల దేవుడు చెరువు అలుగు పొంగి పొర్లుతున్నది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ వెంటనే దేవుడు చెరువు అలుగు వద్దకు చేరుకొని చెరువును, అలుగు ప్రవాహాన్ని చూసి మండల అధికారులతో, ఎంపీడీవోతో చరవాణి ద్వారా మాట్లాడి ఇక్కడ పరిస్థితినీ వివరించి, ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి రాము, కోంద్రు శ్రావణ్ కుమార్, శివ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సోషల్ మీడియా కన్వీనర్ నందిగాం గౌతం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు.



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదులో ఉన్న మంత్రి తుమ్మల జిల్లా అధికారులకు ఫోన్లో కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుకుండా చూడాలని వాగులు, కల్వట్లపై నీటి ప్రవాహం ఉంటే రాకపోకలు నిషేధించాలని, చెరువులు కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విద్యుత్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడాలని మంత్రి తుమ్మల కీలక ఆదేశాలను జారీ చేశారు. అలాగే జిల్లా ప్రజలకు కూడా మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు.

# గల్లి గల్లిల్లో గణనాధుడు



**కరకగూడేం,సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో వడవాడన... గల్లి గల్లిలో గణనాధుడు కొలువయారు. బుధవారం నుంచి తొమ్మిది రోజుల పాటు గణనాధుడు గణమైనపూజలు పూజరుల చేత భక్తులు అందించేందుకు సిద్ధమయ్యారు తొమ్మిది రోజుల పాటు నిత్యం పూజ లు నిర్వచించిన అనంతరం పదవరోజు నిమజ్జన కార్యక్రమాన్నిచేపడుతారు. మండలం లోని భట్టుపల్లి గ్రామంలో భట్టిపల్లి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవంలో మహిళలు గ్రామపెద్దలు.అన్నిరకాల వ్యాపారస్థులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించాలి

### రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి



**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించాలని, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని సిపిఐ పార్టీ, రైతు సంఘం డిమాండ్ చేసింది. గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు సిపిఐ పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్షి వంగారి సతిష్, సహ్య కార్యదర్శి గోడ ముత్తయ్య, బుడగం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ దాతకు చిరు సత్కారం



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని [illegible] గ్రామపంచాయతీ అంబేద్కర్ కాలనీలో విగ్రహ దాత దొడ్డి రాము, మమత దంపతులు విగ్రహాన్ని కమిటీ వారికి అందించి శ్రీ వరసిద్ధి వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం విగ్రహ దాత దంపతులను ఆలయ నిర్వహణ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ రావుని సన్మానించిన రజాక్



**సుజాతానగర్, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధి లోని గరీబుపేట జిల్లా పరిషత్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు లీలా రామ్‌దాస్ ఆధ్వర్యంలో జహంగీర్ అధ్యక్షతన వివిధ స్కూల్ లో 35 సంవత్సరాలనుండి విద్యా బోధన చేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ కామిశెట్టి. ప్రసాద్ రావు పదవి విరమణ పొందారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి . రజాక్ పాల్గొని , వారు చేసిన విశిష్ట సేవను గుర్తు చేస్తూ, ప్రసాదరావు పనిచేసిన అన్నీ చోట్ల, పాఠశాల అభివృద్ధి కి , విద్యార్థుల అభివృద్ధి కి ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఉపాధ్యాయ సంఘం లో క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఐఎన్ టియూసి నాయకులు పోషం శ్రీనివాస , గుడివాడ సీతారామరాజు, మాజీ ఎంపీటీసీ భద్రం,మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బీరెల్లి భద్రం,లింగామల్లు, తిరుపతి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కళ్యాణ్, వెంకటేష్,గ్రామస్థులు ఉపాధ్యయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా రైతులకు అందించాలి

### సిపిఐ .నాయకులు కమటం వెంకటేశ్వరరావు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి రైతులందరికీ యూరియా అందించాలని, కేంద్ర ప్రభుత్వం వివక్షను విడనాడాలని, రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరల అమ్మకాలను నివారించాలని కోరుతూ సిపిఐ పార్టీ ,రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం అశ్వాపురం మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉద్దేశంతో తెలంగాణరాష్ట్రం పై వివక్ష చూపుతుందని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను సరఫరా చేస్తామని చెప్పి,కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసే చేతులు దులుపుకుందని వారు ఆరోపించారు. రాష్ట్రం లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, చిన్న,సన్నకారు రైతులు యూరియా కోసం లైన్ లో నిలబడి ఎదురుచూపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా ను కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరల కు అమ్ముతున్నారని,వీరిపై చర్యలు చేపట్టాలి వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయాలని, రాష్ట్రం లో రైతులు ఇబ్బందిపడకుండా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో మండలంలో వరి ,పత్తి మిర్చి ,మొక్కజొన్న, ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్నా రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయలేకపోవడం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడం వలన దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాల్సిన యూరియాని వెంటనే పంపించాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా మండల రైతాంగానికి సరిపడా యూరియాను సకాలంలో సరఫరా చేసి వారిని ఆదుకోవాలని ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కమటం సురేష్, సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్తదితరులు పాల్గొన్నారు,

# ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎంతో సమావేశం- ఐఎన్టియుసి




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లో నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీలో ఏరియాలో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని జిఎం శాలెం రాజు, ఏరియా అధికార బృందంతో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , ఐఎన్టీయూసీ బృందం సమావేశంలో పాల్గొన్నారు. ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని , జే.వి.ఆర్ ఓసి లో డీజిల్ ట్యాంకర్లు స్టోర్ కు వెళ్లే మార్గం ఏర్పాటు , పి.వి.ఎన్ కాలనీలో సీసీ కెమెరాలు , మెయిన్ డోర్లకు కొత్త లాకింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా జే.వి.ఆర్ ఓసి లో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను జీ.కే ఓసికి పంపించాలని, నూతనంగా కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగంలో చేరే పిల్లలని ఏరియా వీ.టీ.సీ లోనే ట్రైనింగ్ ఇప్పించాలని కోరారు. ఏరియా వర్క్ షాప్ లో క్యాంటీన్ , స్టేజ్ ఏర్పాటు , మ్యాన్ వే దగ్గర షెడ్ నిర్మాణం , అత్యధికంగా కోల్ డిస్పాచ్ చేసిన జె.వి.ఆర్ సిహెచ్పి ఉద్యోగులకు స్పెషల్ గిఫ్ట్ ఇవ్వాలని, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్ మెన్లు , ఇతర డెసిగ్నేషన్లకు సంబంధించిన ఉద్యోగులకు యాక్టింగ్ బత్యం చెల్లించాలన్నారు. కొత్తగూడెం నుండి సత్తుపల్లి వెళ్లే ఉద్యోగులకు ప్రగతి వనం వద్ద వెహికల్ షెడ్ ఏర్పాటు చేయాలని , రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఉద్యోగులకు ప్లేడే లు ఇప్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల ఇతర సమస్యలపై జి.ఎం తో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం శాలెం రాజు సానుకూలంగా స్పందించారని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలిపారు.

# పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు, గొప్ప కమ్యూనిస్టు యోధుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టుగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఆయన తన తుది శ్వాస వరకు ప్రజల తరపున పోరాడారన్నారు. విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం అని, విలువలకు నిజాయితీకి కట్టుబడి ఉత్తమ కమ్యూనిస్టుగా తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప కమ్యూనిస్టు సురవరం సుధాకర్ రెడ్డి. దేశంలో ధనిక పేద తేడాలు లేని దోపిడీలు లేని అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించండి సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని పోరాటాల్లో పాల్గొని అనేక అక్రమ కేసులు,జైళ్లు, నిర్బంధాలు ఎదుర్కొన్నారని తెలిపారు. మార్క్సిజం లేనినిజం వెలుగులో భారత దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు అన్ని వర్గాల ప్రజల పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, జిల్లా సమితి సభ్యులు కల్పన, దీవెన, స్వప్న, స్రవంతి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### కాపు కృష్ణ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియా వీకే సీఎం ఓసి లో కాపుకృష్ణ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని మెమోరాండం లోని డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలని నిరసన తెలియజేసి మేనేజర్ మురళి కి మెమోరండం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వాస్తవ లాభాలపై 35% వాటా ప్రకటించాలని, కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలని, పెర్క్స్ మీద పన్ను యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేసారు. అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డు కు వెళ్లే కార్మికులందరికీ అన్ఫిట్ చేయాలని, జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50 మందికి తిరిగి మెడికల్ పిలిచి వారంద ని అన్ ఫిట్ చేయాలన్నారు. వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణి నూతన బొగ్గు గనులను కేటాయించాలని, సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ 43 వేల కోట్లను బకాయిలను ఎమ్మెల్యేలు మంత్రులు ఇప్పించాలని డిమాండ్ చేసారు. మెడికల్, ట్రైనింగ్ అయిన డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,సెంట్రల్ కమిటీ సభ్యులు ఈశ్వర్,బ్రాంచ్ సెక్రటరీలు అశోక్,రాజ్ కుమార్,గణేష్,సాగర్, పిట్ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, శ్రీరామ్మూర్తి,రాజేశ్వరరావు, రవీందర్, ప్రభాకర్, రఫీ, హనుమంతు, శ్రీనివాస్, రాజేష్, అనుదీప్,శ్రీనివాస్, ప్రభాకర్,వెంకటరావు కార్మికులు, పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నిర్లక్ష్యం

### టెక్నికల్ ఏ గ్రేడ్ కార్మికుడికి సగటున రూ 15,688 ల నష్టం

### సింగరేణి కార్మిక సంఘ్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశం, బిఎంఎస్ భవన్ కొత్తగూడెంలో జి.వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు పి. మాధవ నాయక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టి.ఎస్. పవన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ 11వ వేతన ఒప్పందం మే 2024 నుండి అమల్లోకి వచ్చినప్పటికీ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నిర్లక్ష్య ధోరణి కారణంగా కార్మికులు ఆర్థిక నష్టాన్ని చవిచూశారని ఆవేదన వ్యక్తం చేశారు. కన్వెన్షన్ అలవెన్స్ రూ 1,950 నుండి రూ 2,593.50కి, బంగ్లా అప్కీప్ , మెయింటెనెన్స్ అలవెన్స్ రూ 1,219 నుండి రూ 1,621.80కి పెరిగాయని తెలిపారు. ఈ రెండు కలిపి ఒక్కో కార్మికుడికి నెలవారీగా రూ 1,045.90 పెరుగుదల రావాల్సి ఉందని, అయితే, గుర్తింపు సంఘం ఆలస్యం కారణంగా ఈ పెంపు మే 2024 నుండి ఆగస్టు 2025 వరకు (15 నెలలు) అమలు కాకపోవడం వల్ల, ఒక్కో టెక్నికల్, సూపర్వైజరీ క్యాడర్ ఏ గ్రేడ్ కార్మికుడు సగటున రూ 15,688 నష్టపోయారని తెలిపారు.11వ వేతన ఒప్పందం మే 2024 నుంచే అమలులోకి వచ్చినందున, అప్పటి నుండి ఈ అలవెన్స్లు పెరగాల్సిన హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. కానీ గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వలన కార్మికులు అనవసరంగా నష్టపోయారని తీవ్రంగా విమర్శించారు. కన్వెన్షన్ అలవెన్స్, బంగ్లా అప్కీప్, మెయింటెనెన్స్ అలవెన్స్ పెంపును మే 2024 నుండి రేట్రోస్పెక్టివ్గా అమలు చేయాలని, కార్మికులకు కలిగిన ఆర్థిక నష్టాన్ని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో బి. రామ్ సింగ్, జి.వి. కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఉట్ల గణేష్, ఎం. శ్రీనివాస్, ఠాగూర్, కాసర్ల మోహన్, అల్లి ప్రకాష్, ఇనుపనూరి నాగేశ్వరరావు, ధరావత్ నాగేశ్వరరావు, చంద్రశేఖర్, రాజేష్, శ్రవణ్ కుమార్, గోపికృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి వేడుకలు స్థానిక 18వ వార్డులో గల శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా గురువారం రెండో రోజు ఉదయం గణనాథుడికి విశిష్ట పూజలు, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణలు మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా మహాసభ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం గణేష్ మండపంలో స్వామివారికి వివిధ రకాల అలంకరణలతో ప్రత్యేకపూజా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.వేడుకల్లో పాల్గొనే భక్తులందరికీ తీర్థప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం విగ్రహదాత శ్రీరంగం సుబ్బారావు, నిత్యప్రసాద దాత పెండ్యాల సుధాకర్, లడ్డుదాత సైఫా రాజశేఖర్, పూజా సామాగ్రి దాత తాటిపల్లి సుబ్బారావుగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, కండె రమేష్, వాసవిక్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవికిరణ్, యెలుగూరి మధుబాబు, గండె సురేష్, ఆనందరావు, గౌరిశెట్టి పురుషోత్తం, చందా భద్రం, వ్యామసాని రవి, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, యెలుగూరి మోహన్, ఆకుల సతీష్, జంగాల హరీష్, రామిడి శంకర్, గౌరిశెట్టి నగేష్, మేడా రాకేష్, అర్వపల్లి గణేష్, దివ్వెల నాగేశ్వరరావు, డోకుపర్తి అంజయ్య, శ్రీకాంత్, సైఫా సాత్విక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ మొదటి వీధిలోనిజాతీయ రహదారి పక్కన డాక్టర్ మోరిశెట్టి హరి హాస్పిటల్ ముందు ఉచిత మట్టి గణపతి ప్రతిమలను భక్తులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రులు ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ముఖ్యంగా యువత భక్తిశ్రద్ధల తో పండుగ వాతావరణం లో విజయవంతంగా నిమజ్జనం వరకు మంచి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం మతసామరస్యానికి చిహ్నంగా కులాలు మతాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచిత మట్టి గణపతి ప్రతిమల ను పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. మట్టితో గణపతి ప్రతిమలను తయారు చేస్తున్న వారిని అభినందించి ఇటువంటి వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి సీనియర్ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, కార్యదర్శి డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కలవల చంద్రశేఖర్, కోశాధికారి శ్రీశైలం జయ కుమార్, సీనియర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు కూర శ్రీధర్, కోయాడ నగేష్, శ్రీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జయ ప్రకాష్, ప్రవీణ్ కుమార్ చారి నరేష్ తేలిక పుల్లయ్య కుంపట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల,పోలింగ్ స్టేషన్ల జాబితా ఏర్పాటు చేసిన ఎంపీడీఓ

### జాబితాల్లో అభ్యంతరాలను ఈ నెల 30 లోగా తెలపాలని సూచన



జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్) – మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామపంచాయతీ ఓటర్ల,పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి సిద్ధం చేసారు. 24 గ్రామ పంచాయతీ లకు సంబంధించిన ఓటర్ల జాబితాను కార్యాలయంలో ప్రదర్శించారు.మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా,పోలింగ్ స్టేషన్ ల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఈనెల 30 లోగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తెలపాలని జూలూరుపాడు ఎంపీడీఓ తాళ్లూరి రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసిరామ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దరిపల్లి లో ఘనంగా బీటెక్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజీలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ మానస, టేకులపల్లి జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ రత్న బాయ్ , అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత,ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ “విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డేర్ కాలేజ్ ఒక మార్గదర్శక వేదిక. విద్యార్థుల విజయమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్య అతిథి డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ మానస మాట్లాడుతూ, “విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే విజయ శిఖరాలను అందుకోగలరు” అని సందేశం ఇచ్చారు. జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ రత్న బాయ్ మాట్లాడుతూ, “క్రమశిక్షణతో కూడిన విద్య డేర్ కాలేజీలోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్ఇ హెచ్ఓడి ప్రియాంక , ఈసి హెచ్ఓడి మానస రాజు, ఏఓ చిరంజీవి , ఇన్చార్జి శ్రీనివాస్, ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ న్యాయమూర్తుల సంఘం

## కో-ఆప్షన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా భద్రాచలం వాసి మండా వెంకటేశ్వరరావు...



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )–** కొత్తగూడెం జిల్లా భద్రాచలం కు చెందిన మండా వెంకటేశ్వర రావు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం కో-ఆప్షన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి జిల్లా జడ్జిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నిక మండా వెంకటేశ్వరరావు న్యాయ రంగంలో ప్రదర్శించిన అపార అనుభవం, నిబద్ధత , సేవలకు లభించిన గుర్తింపుగా భావించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసిగా, తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘంలో ఆయన ప్రాతినిధ్యం వహించడం జిల్లాకు గర్వకారణం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సంఘం కృషి చేస్తుంది. ఈ నూతన బాధ్యతల్లో ఆయన తన అనుభవంతో సంఘం లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నారు. తెలంగాణ న్యాయవ్యవస్థలో ఆయన సేవలు మరింత విస్తృతం కావడం శుభపరిణామం. భద్రాచలం వాసి మండా వెంకటేశ్వర రావు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నిక కావడం మన భద్రాచలం కు గర్వకారణమని భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం హర్షం వ్యక్తం చేసారు.

# పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తుఫాను కారణంగా నివాసాలలోకి వరద నీరు చేరుకొని ఆకలితో అలమటిస్తున్న స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిపేట గ్రామ నివాసితులకు గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక రాజకీయ నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 120 మందికి భోజన వసతిని కల్పించి స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గిరిజనులను ఆదుకున్నారు ఈ క్రమంలోనే నెమలి పేట గ్రామస్తులు పంచాయతీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది బీజేపీ

## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయరంగంలో 42% రిజర్వేషన్లను పెంచకుండా అడ్డుకుంటున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని జైభీమ్ రావు భారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఐదు నెలలు అవుతున్నప్పటికీ నేటి వరకూ ఆ బిల్లును ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపును అడుగడుగునా అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతికి,బీసీల ఆర్డినెన్స్ కు,గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రపతి భవన్ ను,రాజ్ భవన్ ను తమ జేబు సంస్థలా వాడుకుంటుందని,రాజ్యాంగ బద్ధమైనటువంటి రాష్ట్రపతి,గవర్నర్ లను స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోనీయకుండా కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం కలిగించకుండా బీజేపీ బీసీల పట్ల తన వ్యతిరేక వైఖరితో అడ్డుకుంటుందని, నాటి మండల్ కమీషన్ నుండి నేటి బీసీ బిల్లు వరకు బీజేపీ బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి బీసీలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా బీజేపీ బీసీల పట్ల తమ వైఖరి మార్చుకొని వెంటనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, పగవాల సునీల్ కుమార్, పూణెం మురళి, నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి సరిపడా యూరియా వెంటనే అందించాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరత సమస్యను నివారించాలి

## రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** రైతాంగానికి సరిపడా యూరియా వెంటనే అందించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా కొరత నివారించాలని జిల్లా రైతు సంఘం ఆర్గనైజర్ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ అనుసంధాన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండల రైతు సంఘం అధ్యక్షులు కట్ట నాగయ్య అధ్యక్షతన, జిల్లా రైతు సంఘం ఆరుగనేజర్ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతుందని రాష్ట్రానికి ఇవ్వవలసిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పి, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేసి చేతులు దులుపుకుందని ఆరోపించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, చిన్న సన్నకారు రైతులు యూరియా కోసం లైన్లో నిలబడి ఎదురుచూపులు చూస్తున్నారని తెలిపారు. మండలంలో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఆకుకూరలు, కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయకపోవటం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని, రైతులు అప్పులు చేసి సాగు ప్రారంభించిన యూరియా అందకపోవటం వలన దిగుబడి సన్నగిల్లి నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, దళారి వ్యవస్థను అదుపు చేసి ప్రతి మండల రైతాంగానికి సరిపడా యూరియా సకాలములో సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని, అలాగే రైతులకు ఎరువులు, పురుగుల మందులు, వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనగడప గ్రామ పంచాయతీ శాఖ కార్యదర్శి నీడల సుధాకర్, రాంజీ, బాబు, మొన్న రమేష్, కట్ట వీరభద్రం, సిపిఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంకు "స్థల పరిశీలన"





బాబూ క్యాంప్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డిఈఓబి. నాగలక్ష్మి

**చుంచుపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)–** భవిత కేంద్ర సంబంధించిన స్థలం సేకరణకు గాను మండలంలోని బాబుక్యాంప్ గ్రామపంచాయతీ పరిధిలో గల బాబు క్యాంప్ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా భవిత కేంద్ర నిర్మాణానికి స్థల సేకరణ సంబంధించి మండల విద్యాధికారి బి బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్ర విద్యార్థుల సామర్థ్యంను, సంబంధించి స్థలమును పరిశీలించారు. అలాగే ప్రక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కూడా సందర్శించారు. స్కూలు ప్రక్కనే ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్‌ను, వ్యాయామ శాలను, పాత ఎంప్లాయిమెంట్ ఆఫీసు స్థలములను పరిశీలించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన వంటశాలను సందర్శించి స్వయంగా వంటలు ఏ విధంగా ఉన్నాయని రుచి చూసి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి. నీరజ, మండల అభివృద్ధి అధికారి సుభాషిని, మండల విద్యాధికారి బి. బాలాజీ, గ్రామ కార్యదర్శి వి. సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి, రైతులందరికీ వెంటనే అందించాలి

## సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి రైతులందరికీ యూరియా అందించాలని, కేంద్ర ప్రభుత్వం వివక్షను విడనాడాలని, రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరల అమ్మకాలను నివారించాలని సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ పార్టీ ,రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపుతుందని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను సరఫరా చేస్తామని చెప్పి,కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసి చేతులు దులుపుకుందని ఆరోపించారు. రాష్ట్రం లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, చిన్న,సన్నకారు రైతులు యూరియా కోసం లైన్ లో నిలబడి ఎదురుచూపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా ను కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరల కు అమ్ముతున్నారని,వీరిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయాలని, రాష్ట్రం లో రైతులు ఇబ్బందిపడకుండా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మండలంలో వరి ,పత్తి మిర్చి ,మొక్కజొన్న, ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్నా రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయలేకపోవడం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడం వలన దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాల్సిన యూరియాని వెంటనే పంపించాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా, మండల రైతాంగానికి సరిపడా యూరియాను సకాలంలో సరఫరా చేసి వారిని ఆదుకోవాలని, ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు బచ్చాల రామయ్య,మోడెం దాశరథి,సనప నర్సయ్య, ఇర్పా బుచ్చయ్య,ఎస్కే సమీర్,గడ్డం వంశి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ తదితరులు పాల్గొన్నారు.